జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 173 విశాఖపట్నం మంగళవారం 9 మార్చి 2021 8 పేజీలు వెల : 5.00



# మహిళలు.. ఆకాశంలో సగం

- సీఎం క్యాంప్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు
- 'దిశ' వాహనాలను ప్రారంభించిన సీఎం..
- మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం వైఎస్ జగన్

**తాడేపల్లి, మార్చి 8 (ప్రజాపాలన ప్రతినిధి) :** మహిళ అంటే ఆకాశంలో సగభాగమని.. ఆర్థిక, సామాజిక, రాజకీయంగా మహిళలకు హక్కులు కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్.. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబానికి చుక్కానిలా ఉండి అందిస్తున్న సేవలకు కొలమానాలు లేవన్నారు. మహిళా మంత్రులతో స్వయంగా సీఎం వైఎస్ జగన్ కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ.. "గత 21 నెలల్లో రాష్ట్ర మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, కాపు నేస్తం మహిళల పేరిట ఇళ్ల స్థలం, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు వంటి పథకాలు తెచ్చాం ప్రతి రంగంలోనూ మహిళలు అభివృద్ధి చెందాలి. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళల్లో 60 శాతం మాత్రమే అక్షరాస్యత ఉంది. ఇప్పటికీ 40 శాతం మంది మహిళలకు చదువు అందడం లేదు. చదువుల కు పేదరికం అడ్డుకాకూడదనే అమ్మఒడి పథకం తీసుకొచ్చాం. రెండేళ్లలో రూ.13,220 కోట్లు అమ్మఒడి పథకం కింద ఇచ్చాం. ఐదేళ్లలో రూ.32,500 కోట్లను అమ్మఒడి కింద ఇస్తాం. వైఎస్సార్ చేయూత కింద రూ.4,604 కోట్లు ఇచ్చాం. ఇళ్ల స్థలాల ద్వారా మహిళలకు రూ.27వేల కోట్లు ఇచ్చాం. అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత ద్వారానే 21 నెలల్లో రూ.80వేల కోట్లు అందించాం. మహిళా ఉద్యోగుల క్యాజువల్ లీవ్స్ 20 రోజులకు పెంచాం. 13 జిల్లాల్లో దిశ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశాం. మహిళలపై నేరాలకు సత్వర విచారణ చేస్తున్నామని" సీఎం జగన్ అన్నారు. గతంలో మహిళలను ఉద్దేశించి చంద్రబాబు దారుణంగా మాట్లాడారని.. కోడలు మగపిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా అని హేళన చేశారన్నారు. మన తల్లులు మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దారు కాబట్టే.. ఇప్పుడు మనం ఈ స్థాయిలో ఉన్నామని సీఎం పేర్కొన్నారు.

**ఈ ఏడాది మహిళలకు ప్రత్యేక బడ్జెట్**

దేశంలోనే తొలిసారిగా జెండర్ బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నామని సీఎం తెలిపారు. మహిళలపై వేధింపుల నిరోధానికి ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాల యాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామని, 10 మందికి మించి మహిళలు ఉన్న కార్యాలయాల్లో కమిటీలు నియమిస్తామని పేర్కొన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లోనూ మహిళా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

**దిశ వాహనాలను ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్**

900 దిశ పెట్రోల్ వెహికల్స్, 18 దిశ క్రైం సీన్ మేనేజ్‌మెంట్ వెహికల్స్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

మిగతా 2లో..

# విశాఖ ఉక్కుతో రాష్ట్రానికి సంబంధం లేదు: కేంద్రం



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** విశాఖ ఉక్కు కర్మాగారం వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని కేంద్రం స్పష్టం చేసింది. లోక్‌సభలో వైకాపా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో రాష్ట్రానికి ఈక్విటీ షేర్ లేదని.. వంద శాతం పెట్టుబడులు ఉపసంహరిస్తున్న ఆమె తేల్చిచెప్పా రు. మెరుగైన ఉత్పాదకత కోసమే విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి పెంపు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. భాగస్వాములు, ఉద్యోగులు షేర్లు కొనుగోలు చేసేలా ప్రత్యేక ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకర ణ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంతో ఏపీలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతు న్నాయి. భాజపా మినహా అన్ని రాజకీయ పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు రోడ్లపైకి వచ్చి నిరసనలు

మిగతా 2లో..

## దేశ మహిళలకు రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి రామ్‌నా థ్ కోవింద్ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ మేరకు ఆయన సోమవారం ట్విటర్‌లో పోస్టు చేశారు. ' దేశంలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహి ళా దినోత్సవ శుభాకాంక్షలు. మనదే శంలో మహిళలు విభిన్న రంగాల్లో విజయ పరంపర కొనసాగిస్తూ.. రికా ర్డులు సృష్టిస్తున్నారు. స్త్రీ, పురుష అసమానతల్ని నివారించడానికి మనందరం సమష్టిగా కృషి చేయాలి' అని రాష్ట్రపతి ట్వీట్ చేశారు.

**వివక్షను అంతం చేద్దాం**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్ర పతి ట్విటర్‌లో పోస్టు చేశారు. 'దేశ నారీమ ణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ మహిళా దినోత్సవం సందర్భం గా మహిళలపై వివక్షను అంతం చేసి, తగిన గౌరవాన్ని అందించి వారి హక్కులను

మిగతా 2లో..

## మహిళా, శిశు సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్




**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** రాష్ట్ర బడ్జెట్ విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి త్వరలో ప్రవేశపెట్టే బడ్జెట్ ను

మిగతా 2లో..

# బహుజనులలో ఐక్యతకు నిదర్శనం.. బహుజనుల అపూర్వ స్పందనే




- బీసీలకు ముఖ్యమంత్రి పదవి దక్కితేనే బహుజనాభివృద్ధి సాధ్యం
- పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ – డాక్టర్. కె.శివభాగ్యారావు

**విజయవాడ మార్చి 7, ప్రజాపాలన ప్రతినిధి :** 70 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో 85 శాతంకు పైబడిగా ఉన్న బడుగు బలహీన వర్గాలు , తమ ఆత్మ గౌరవాన్ని నిలుపుకోవాల్సిన సమయం ఆసన్నమైందని భారతదేశానికి దశ దిశ రూపకల్పన చేయడంలో ఇక ముందు బహుజనులు నిజమైన అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించబోతున్నారని జోస్యం చెప్పారు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ – డాక్టర్. కె.శివ భాగ్యారావు. స్థానిక ప్రెస్ క్లబ్ లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జోనల్ నిర్మాణ సదస్సుకు జోనల్ కన్వీనర్ శ్రీ శౌంఠి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ, ఇన్ని సంవత్సరాలుగా దేశాన్ని పాలించిన బహుజనేతరులు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. అభివృద్ధి చెందడం లేదన్న బహుజనుల ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టి, ఆత్మవిశ్వాసాన్ని నింపి,



## లోక్‌సభ సమావేశాల వేళల్లో మార్పు

**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** లోక్‌సభ సమావేశాల వేళల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. రేపట్నుంచి ఉదయం 11గంటలకే సభ ప్రారంభం కానుంది. కరోనా మహమ్మారికి ముందు జరిగినట్టుగానే పార్లమెంట్ ఉభయ సభల సమావేశాలూ ఏకకాలంలో ప్రారంభం కానున్నాయి. సమావేశాల వేళల్లో మార్పులు చేయాలని పలు పార్టీలకు చెందిన ఎంపీలు కోరడంతో రాజ్యసభ ఛైర్మన్ ఈ నిర్ణ యం తీసుకున్నట్టు ఎంపీ వందనా చవాన్ తెలి పారు. దీంతో రాజ్యసభ ఉదయం 11గంటల నుంచి

మిగతా 2లో..

# చంద్రబాబుకు అడ్డదార్లు, వెన్నుపోట్లు తెలుసు

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :** పేదల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని, ప్రజల ఆశీస్సులతోనే పంచాయతీ ఎన్నికల్లో పార్టీ మద్దతుదారులు గెలిచారని గుర్తుచేశారు. మున్సి పల్ ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీదే విజయమని తెలిపారు. రాబోయే దశాబ్దం పాటు వైఎస్ జగనే సీఎంగా ఉండాలని ప్రజల ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఎన్నికల్లో టీడీపీ ఓటమితో చంద్రబాబు ఆసహనంలో మాట్లాడుతున్నారని, చంద్రబాబు ఉక్రోశం, ఆక్రోశం ఏంటో అర్థం కావడం లేదు ఎద్దేవా చేశారు. మామను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. చంద్రబాబుకు ఇంకా అహంభావం తగ్గలేదని, ప్రజలను బాబు ఘోరంగా అవమానిస్తున్నారని దుయ్యబట్టారు. ఏ రాజకీయనేత అయినా ప్రజల ఆశీస్సులు కావా లని కోరుకుంటారని తెలిపారు. దీనికి విభిన్నంగా చంద్రబాబు ప్రచారంలో మాట్లాడు తున్నారని మండిపడ్డారు. బాబు అధికారంలో ఉండి 23 మంది ఎమ్మెల్యేలను సంతలో పశువులు కొన్నట్లు కొన్నారని ఆగహం వ్యక్తం చేశారు. రూ. వేల కోట్లు పోసి గత ఎన్నికల్లో చంద్రబాబు

మిగతా 2లో..




# చంద్రబాబుకు అడ్డదార్లు, వెన్నుపోట్లు తెలుసు

(మొదటిపేజీ తరువాయి)

గెలవాలని చూసినా సాధ్యపడలేదన్నారు. అడ్డదార్లు, వెన్నుపోట్లు ఇవే చంద్రబాబు కు తెలిసిన విద్యని, 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను ప్రజలు విశ్వసిం చారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ప్రచారంలోనూ ప్రజలను ఘోరంగా చంద్రబాబు అవమానిస్తున్నారని, 2019లో ఒక అవకాశం రాగానే చంద్రబాబును పూర్తిగా ఓడించారని గుర్తు చేశారు. 20 నెలల పాలనలో సీఎం వైఎస్ జగన్ ప్రజల నుంచి పూర్తి నమ్మకం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. చంద్రబాబును నమ్ముకుంటే పుట్టి మునుగుతుందని ప్రజలు బలంగా నమ్మారని, అందుకే పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు దారులను భారీగా గెలిపించారని తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ పరిస్థితి దారుణంగా పడిపోయిందని, ఇకపై చంద్రబాబును నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. 95 శాతానికి పైగా ప్రజల జీవితాల్లో మెరుగైన మార్పులు వచ్చాయని, వచ్చే రెండేళ్లలో మరింత వేగంగా సంక్షేమ ఫలాలు అందుతాయని సజ్జల తెలిపారు.

## విశాఖ ఉక్కుతో రాష్ట్రానికి సంబంధం లేదు: కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

తెలుపుతున్నాయి. ఉక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన రాష్ట్ర బంద్ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి లోక్‌సభలో ఇచ్చి న లిఖితపూర్వక సమాధానం చర్చనీయాంశం కానుంది.

## దేశ మహిళలకు రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

కాపాడతా మని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేద్దాం' అని వెంక య్య ట్వీట్‌లో వెల్లడించారు.

**మోదీ అభినందనలు**

విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న గొప్ప విజయాల పట్ల మనదేశం ఎంతో గర్విస్తోందని భారత ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారీమణులందరికీ మోదీ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ట్వీట్ ద్వారా తెలియజేశారు. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారీమణులకు వంద నం. మహిళలు సాధిస్తున్న విజయాల పట్ల దేశం గర్విస్తోంది. అనేక రంగాల్లో మహిళా సాధికారత దిశగా పనిచేసే అవకాశం లభించ డం మా ప్రభుత్వానికి ఎంతో గౌరవం' అని మోదీ వెల్లడించారు.

## మహిళా, శిశు సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

జెండర్ బేస్డ్ బడ్జెట్‌గా తీసుకొ స్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా, శిశు, వృద్ధు లు, దివ్యాంగుల కోసం ప్రత్యేక బడ్జె ట్ రూపొందించనున్నట్లు పేర్కొంది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన కోసం ప్రత్యేక బడ్జెట్ తయారీకి నిర్ణ యం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. మహిళలు, బాలికలకు వెచ్చించే నిధులు ప్రత్యేక బడ్జెట్ ద్వారా అమలు చేయాలని నిర్ణయిం చినట్లు తెలిపింది. మహిళా-శిశు బడ్జెట్ అమలుకు నోడల్ విభాగంగా మహిళా శిశు సంక్షేమశాఖ ఉంటుందని పేర్కొంది.

## లోక్‌సభ సమావేశాల వేళల్లో మార్పు

(మొదటిపేజీ తరువాయి)

సాయంత్రం 6గంటల వరకు జరగనుంది. రాజ్యసభ సభ్యులు ఇకపై రాజ్యసభ, గ్యాల రీలలోనే కూర్చోనున్నారు. మరోవైపు, పార్లమెట్ రెండో విడతబడ్జెట్ సమావేశాలను కుదించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. హెూలీకి ముందే ఈ సమావేశాలు ముగిసే అవకాశం ఉంది.

**ధరల పెరుగుదలపై రాజ్యసభలో వాయిదాల పర్వం**

మరోవైపు, ఈ రోజు నుంచి ప్రారంభమైన పార్ల మెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగం గా రాజ్యసభలో వాయిదాల పర్వం కొనసాగిం ది. చమురు, వంటగ్యాస్ ధరల పెంపుపై రాజ్య సభలో విపక్షాలు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశాయి. దీంతో ఉదయం నుంచి మూ డు సా ర్లు వాయిదా పడింది. సభలో సభ్యుల ఆందో ళన కొనసాగడంతో సభను రేపటికి వాయిదా వేశారు. మరోవైపు, పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలను వాయిదా వేయాలని తృణమూల్ కాంగ్రెస్ నేతలు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్‌కు లేఖ రాశారు.

## బహుజనులలో ఐక్యతకు నిదర్శనం బహుజనుల అపూర్వ స్పందనే

(మొదటిపేజీ తరువాయి)

తద్వారా బహుజనుల ఆత్మగౌరవ,రాజ్యాధికార సాధనే పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి లక్ష్యమని , అత్యధిక జనాభా ఉన్న B. Cలకు ఒక్కసారి సీఎంగా అవకాశం కల్పించాలని, దీనికొరకు బహుజన సోదరులందరు సమిష్టిగా కృషి చేయాలని దీనికి పూలే అంబెద్కర్ రాజ్యాధికారసమితి పూర్తి అండగా ఉంటుందని ఆయన అన్నారు. స్టేట్ కన్వీనర్ శ్రీ ప్రత్యుష సుబ్బారావు మాట్లాడుతూ, ఆత్మగౌరవ పరిరక్షణే మన లక్ష్యంగా రండి, కదలిరండి రాజ్యాధికార సాధన కొరకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి, జోనల్, పార్లమెంటు, అసెంబ్లీ, మండల , గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి, పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి ద్వారా అవగాహన కలిగించి తద్వారా బహుజనుల అభ్యున్నతి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకురాలు డా.గూడూరు సీతామహాలక్ష్మీ, నమ్మి అప్పారావు, గుంజి నరసింహారావు, శ్రీమతి రమాదేవి, కోశాధికారి గురజాల శ్రీనివాసరావు, గేరా అశోక్ , డా. కాగిత వరప్రసాద్ శ్రీమతి పొట్లూరి దేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు.. ఆకాశంలో సగం

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించారు. జీపీఎస్, దిశ యాప్ రెస్పాన్స్ సిస్టమ్‌తో అనుసంధానం చేసే సైబర్ కియోస్క్‌లను సీఎం ఆవిష్కరించారు. బాలికలకు ఉచిత నాప్‌కిన్స్ అందించే స్వేచ్ఛ కార్యక్రమాన్ని కూడా సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు.

సీఎం చేతుల మీదుగా 'దేశానికి దిశ' పుస్తకం ఆవిష్కరణ

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రూపొందించిన 'దేశానికి దిశ' పుస్తకాన్ని సీఎం వైఎస్ జగన్ ఆవిష్కరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా పలువురిని ముఖ్యమంత్రి సత్కరించారు. ఏఎన్ఎం శాంతి, స్వీపర్ మబున్నీసా, మహిళా కానిస్టేబుల్ సరస్వతి, వాలంటీర్ కల్యాణీని సీఎం సత్కరించారు.

మీరు మా కుటుంబసభ్యులై ప్రతీ విషయంలో తోడుగా..

మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకాశం జిల్లా ఒంగోలు ఒన్‌టౌన్ పోలీసు స్టేషన్ నుంచి విమెన్ హెల్ప్ డెస్క్‌లోని మహిళా కానిస్టేబుల్ అలేఖ్య సీఎం వైఎస్ జగన్‌తో మాట్లాడుతూ.. బాధిత మహిళ తన సమస్యను చెప్పగానే మేం ఒక మహిళగా తన బాధను అర్థం చేసుకుని సత్వర న్యాయం చేయగలుగుతామని తెలిపారు.

అలాగే ఒక నిరక్షరాస్యురాలైన మహిళ స్టేషన్‌కు వస్తే ఆమెకు రాయడం రాదు కావున వారు చెప్పిన ప్రతీ మాటను రికార్డ్ చేసి వారికి చదివి వినిపించి న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే మానసిక సమస్యలతో బాధపడే వారు వచ్చినప్పుడు వారికి కౌన్సిలింగ్ చేయడంతో పాటు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. హెల్ప్‌డెస్క్‌లో మహిళలు ఉండడం వల్ల మేం పూర్తిగా వారి బాధలు అర్థం చేసుకుని సత్వర న్యాయం చేయగలుగుతామన్నారు. మహిళల కోసం మీరు చాలా చేస్తున్నారు సార్, మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఒక చిన్న బిడ్డ పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకూ మీరు ప్రతీ విషయంలో మాకు తోడుగా ఉంటున్నారని తెలిపారు. బిడ్డలకు మేనమామగా, చదువుల విషయంలో అన్నలాగా, చేయూతనిస్తూ పెద్దన్నలా తోడుగా, వృద్ధాప్యంలో కొడుకుగా ఉంటున్నారని తెలిపారు. మీరు మా కుటుంబసభ్యులై ప్రతీ విషయంలో తోడుగా ఉంటున్నారు. ధన్యవాదాలు సర్.

దిశ పోలీస్ స్టేషన్ మహిళలకు వరం

కర్నూల్ టూటౌన్ పోలీసు స్టేషన్ ఉమెన్ హెల్ప్ డెస్క్‌లో మహిళా కానిస్టేబుల్ దుర్గ సీఎం జగన్‌తో మాట్లాడుతూ.. మీరు ఏర్పాటు చేసిన దిశ పోలీస్ స్టేషన్ మహిళలకు ఒక వరం అని తెలిపారు. స్టేషన్‌కు వచ్చే మహిళలకు, తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో ఇబ్బందులు పడుతున్న వారికి మేమున్నామనే భరోసా ఇచ్చే అవకాశం దిశ పోలీస్ స్టేషన్ ద్వారా కలుగుతుందని చెప్పారు. దిశా యాక్ట్, మహిళా మిత్ర ద్వారా మహిళలకు భరోసా కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

## మహిళలను అవమానించడం బాధాకరం: పవన్



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** అమరావతి మహిళలను అవమానించడం బాధాకరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. సోమవారం పవన్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు అప్రజాస్వామికంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిలోనే ఉండాలని మహిళలు పోరాడుతున్నారని చెప్పారు. వారు కనకదుర్గమ్మను దర్శనం చేసుకొనేందుకు వెళ్లడం నేరమా అని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రకాశం బ్యారేజీపై పోలీసులు అడ్డుకొని లాఠీలు ఝుళిపించారని తెలిపారు. అరెస్టులు చేసిన విధానం అవమానకర రీతిలో ఉందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మహిళలను ఇబ్బంది పెట్టేలా వ్యవహరించిన సిబ్బందిపై.. తగిన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ తెలిపారు.

## రాహుల్... దారెటు



**తిరువనంతపురం, మార్చి 8 (ప్రజాపాలన ప్రతినిధి) :** అది మోదీ, అమిత్ షాల ఇలాకా. అక్కడ ఎంత జాగ్రత్తగా ఉండాలి? ఎలాంటి వ్యూహరచన చేయాలి? కానీ కాంగ్రెస్ మాత్రం తప్పుడు నిర్ణయాలతో తనకు అనుకూలంగా ఉన్న ఓటు బ్యాంకును దూరం చేసుకుంటుంది. గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల వేళ కాంగ్రెస్ డొల్లతనం మరోసారి బయటపడింది. సామాజిక వర్గాలను ఆకట్టుకునే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమయింది. భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ ప్రభావం పడే అవకాశముంది.గుజరాత్ కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీ చేతుల్లోనే ఉంది. మోదీ, అమిత్ షా ల సొంత రాష్ట్రం కావడంతో అక్కడి ప్రజలు కూడా బీజేపీకే జై కొడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్ లోకాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చింది. ఇది ఒక రకంగా కాంగ్రెస్ కు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. గుజరాత్ లో అధికారంలోకి రాలేకపోయినా మోడీని మూడు చెరువల నీళ్లు తాగించామన్న సంతృప్తి కాంగ్రెస్ నేతలకు దేశ వ్యాప్తంగా మిగిలింది.ఆ తర్వాత సరైన నాయకత్వం లేకపోవడంతో వరసగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ను వీడి వెళ్లిపోతున్నారు. అయినా అధినాయకత్వం గుజరాత్ కాంగ్రెస్ పరిస్థితిపై ఏమాత్రం దృష్టి పెట్టలేదు. కాంగ్రెస్ సీనియర్ నేత అహ్మద్ పటేల్ ఉన్నంత వరకూ కొంత అక్కడ పార్టీని కంట్రోల్ లో ఉంచేవారు. కానీ ఆయన మరణం తర్వాత పార్టీ పూర్తిగా పెద్దదిక్కు కోల్పోయిందంటున్నారు. ఇక తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ పాటీదార్లను కాంగ్రెస్ దూరంకావడానికి పార్టీ నేతలే కారణమంటున్నారు.గుజరాత్ లో మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ప్రధానంగా సూరత్ లో కాంగ్రెస్ కంటే ఆమ్ ఆద్మీపార్టీ ఎక్కువ స్థానాలను సాధించింది. కాంగ్రెస్ ఇక్కడ ఖాతా కూడా తెరవలేకపోయింది. పాటీదార్లకు టిక్కెట్లు ఇవ్వకపోవడం వల్లనే ఆ సామాజికవర్గం కాంగ్రెస్ కు దూరమయింది. ఆమ్ ఆద్మీపార్టీకి పాటీదార్లు చేరువయ్యారు. ఇలా అసెంబ్లీ ఎన్నికలు ముందు ఉన్నప్పటికీ కాంగ్రెస్ నేతలకు ముందు చూపులేక ఒక బలమైన సామాజికవర్గం మద్దతు కోల్పోయారంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ తన పనితీరు మార్చుకోకుంటే గుజరాత్ లో మరోపార్టీ రెండోస్థానంలోకి రాక మానదు.

## మా జీవితాల్ని కాపాడండి: ప్రధానికి 65 లక్షల బీడీ కార్మికుల వినతి



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేయనున్న సవరణలపై బీడీ కార్మికవర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ రంగంలో ప్రత్యక్ష ఉపాధి పొందుతున్న సుమారు 65 లక్షల మంది మహిళలు ప్రధానమంత్రికి ఓ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేయాలనుకుంటున్న సవరణలపై మరోసారి ఆలోచించాలని, ప్రస్తుత ప్రతిపాదనల వల్ల తాము రాత్రికి రాత్రే ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా లక్షల సంఖ్యలో మహిళలు ప్రధానికి ఈ విజ్ఞప్తి చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, బిహార్, జార?ండ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 4 లక్షల మంది బీడీ కార్మికులు ఈ చట్టానికి వ్యతిరేకంగా వందల సంఖ్యలో నిరసన ర్యాలీలు చేపట్టారు. త్వరలోనే ఈ విషయమై 5 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తులు పంపున్నట్లు సమాచారం. ప్రస్తుతం బీడీ తయారీ రంగంలో ప్రత్యక్షంగా పరోక్షంగా 3కోట్ల మంది ఉపాధి పొందుతున్నారు. దేశంలో అతిపెద్ద రంగాల్లో బీడీ రంగం ఒకటిగా ఇప్పటికే గుర్తింపు ఉంది. ఇక దేశ వ్యాప్తంగా 80 లక్షల మంది బీడీ చుడుతూ ఉపాధి పొందుతున్నారు. ఇందులో 65 లక్షల మంది మహిళలు ఉన్నారు. బీడీ తయారీ ఆరోగ్యానికి హానికరమైనప్పటికీ వేరే ఇతర ఉపాధి లేక అదే పనిపై ఆధారపడాల్సి వస్తోందని బీడీ కార్మికులు వాపోతున్నారు. ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఈ రంగాన్ని కాపాడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మళ్లీ వెనక్కి వచ్చిన ల్యాండ్ టైటిల్ బిల్లు

**విజయవాడ, మార్చి 8 (ప్రజా పాలన ప్రతినిధి) :** ఓ చట్టం చేయాలంటే ఆషామాషీ కాదు. ప్రభుత్వ పెద్దలకో.. మరొకరికో వచ్చిన ఆలోచనలను పేపర్ పెట్టేసి అసెంబ్లీలో ఆమోదించడం కాదు. దానికి చాలాపెద్ద కసరత్తు ఉంటుది. ఇదంతా అధికారులు పూర్తి చేయాలి. రాజ్యాంగ నిబంధనలు? కేంద్ర చట్టాలు.. ఇలా అన్నింటినీ అనుగుణంగా చట్టం చేయాలి. అప్పుడే చెల్లుతుంది. కానీ ఏపీలో అధికారులకు ఆ స్వేచ్ఛ కూడా లేదో.. లేకపోతే వారి పేరుతో అధికార పార్టీ నేతలే చట్టాలు చేస్తున్నారో కానీ?అసెంబ్లీలో పాస్ చేసి పంపించిన వాటిని కూడా చెల్లవని కేంద్రం వెనక్కి పంపుతోంది. గతంలో దిశ లాంటి చట్టాలు వెనక్కి వచ్చాయి. ఇప్పుడు.. ల్యాండ్ టైటిల్ బిల్లు కూడా వెనక్కి వచ్చింది. ఈ బిల్లు ఒక్క సారి కాదు రెండు సార్లువెనక్కి వచ్చింది. ఏపీ సర్కారు 2019లోనే ల్యాండ్ టైటిల్ బిల్లును తీసుకొచ్చింది.

దాదాపు ఏడాదిన్నర తర్వాత కేంద్రం ఈ బిల్లును తిరస్కరించి గత నవంబరులో వెనక్కి పంపించింది. తర్వాత ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిల్ బిల్లు-2020(భూమి హక్కు) పేరుతో ఏపీ సర్కార్ ఓ చట్టం చేసింది.

ఆమోదం కోసం కేంద్రానికి పంపింది. ఇందులో రాజ్యాంగ ఉల్లంఘనలు ఉన్నాయని.. సవరించాలని కేంద్రం వెనక్కి పంపింది. అయితే మళ్లీ ఆ సవరణలు చేయకుండా డొంక తిరుగుడుగా బిల్లు రూపొందించి పంపారు. దీంతోకేంద్రం నిర్మోహమాటంగా మళ్లీ బిల్లును వెనక్కి పంపేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మూడో సారి బిల్లును అసెంబ్లీలో పెట్టాల్సి ఉంది.ఆ తర్వాత మళ్లీ కేంద్రానికి పంపాల్సి ఉంది.

అప్పుడైనా ఆమోదిస్తారా లేదా అన్నది ఉత్కంఠే. ఎందుకంటే ఏపీలో బిల్లులు తయారు చేస్తున్న యంత్రానికి రాజ్యాంగంలో బేసిక్స్ కూడా తెలియని పరిస్థితి ఉందని భావించాల్సి వస్తోంది. నిజానికి ఈ చట్టం కాకుండానే ?. ఈ చట్టాన్ని అమలు చేసస్తూ.. సర్వే కూడా ప్రారంభఇంచారు. జగన్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్రంలో భూముల సమగ్ర సర్వే ప్రారంభించారు. మీ భూములకు పట్టాలిస్తామని.. పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ అసలు చేసిన చట్టమే రాజ్యాంగ విరుద్ధంగా ఉందని తేలింది. ల్యాండ్ టైటిల్ చట్టంలో కేంద్రం అభ్యంతరాలు చెబుతున్నప్పటికీ.. కొన్ని అంశాలను తీసి వేయడానికి ఏపీ సర్కార్ ఆసక్తి వ్యక్తం చేయడం లేదు. విశేషాధికాలను కల్పించుకునే ప్రయత్నం చేయడం.. రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న అంశాలను తీసివేయడానికి ఏపీ సర్కార్ ఎందుకు తటపటాయిస్తుందో చాలా మందికి అర్థం కావడం లేదు. ఇప్పటికే ఏపీలో అనేక రకాల దందాలు వెలుగు చూస్తున్నాయి. ఆ చట్టానికి ఆమోదం లభిస్తే.. ప్రైవేటు వ్యక్తుల ఆస్తుల విషయంలో ఇష్టారీతిన పట్టాలు, ధృవీకరణ పత్రాలు జారీ చేయడం వంటివిచేసి.. అక్రమాల పుట్ట చేసే ప్రమాదం ఉందన్న ఆందోళన సామాన్యుల్లో వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి ఏపీ సర్కార్ పెద్దలకు రాజ్యాంగంపై పెద్దగా అవగాహన లేదని మరోసారి స్పష్టమయిందంటున్నారు.

## జనంకు మద్దతుగా, మాజీమంత్రి పాలేటి రామారావు ప్రచారం



**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన ప్రతినిధి :** జనం మనిషి జంజనంకు మద్దతుగా, మాజీమంత్రి పాలేటిరామారావు ప్రచారం నిర్వహించారు. చేనేతలకు ఆప్తునిగా, చీరా ల ప్రజలకు ఆత్మీయుడిగా, జనం మనిషిగా పిలవబడే, ఏఎంసీ మాజీచైర్మన్ జంజనం.శ్రీనివాసరావు, వైసిపి అభ్యర్థిగా ఆరో వార్డులో పోటీ చేస్తుండటంతో, అందరి కళ్ళు అటువైపే ఉన్నాయి. చేనేత సామాజిక వర్గానికి చెంది, ప్రజలతో మంచి అవినాభావ సంబంధాలు కలిగి, పది మందికి సహాయపడే మనస్తత్వంఉన్న జంజనంశ్రీనివాసరావు, వైసిపినాయకులు,కార్యకర్తలతో వార్డులో విస్తృతప్రచారం నిర్వహిస్తున్నారు. అం దరికీ తలలో నాలుకలా ఉంటూ, ఎవరికి ఎటువంటి సమస్యవచ్చినా తానున్నానంటూ, ముందుకువచ్చే జంజనం శ్రీనివాసరావు గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపు తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆశ యాలకను గుణంగా, మంత్రి బాలినేనిశ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కరణం బలరాంల సహకారంతో, వార్డు అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని, జంజనం ప్రజలకు హామీ ఇస్తున్నారు. జంజనం శ్రీనివాసరావుకు మద్దతుగా, ఎమ్మెల్యే కరణంబలరాం, మాజీమంత్రి పాలేటి రామా రావు, వైసీపీ యువనేత కరణం వెంకటేష్ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పెద్ద సంఖ్యలో వైసిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నిరులాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా ఇన్వెకాస్ సంస్థ ప్రతినిధి నల్లపనేని మాధురి



**గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి :** గుంటూరు, పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరులోని ఇన్వెకాస్ సంస్థ డైరెక్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ సెంటర్ హెడ్ నల్లపనేని మాధురి పాల్గొని, విలువైన ప్రసంగాన్ని అందించారు. ప్రతి మహిళ జీవితంలో ఉన్నతంగా రాణించేందుకు, ఉత్తమ మహిళగా మారేందుకు కొన్ని విషయాలను సూచించారు. విలక్షణమైన వ్యక్తిత్వం, వ్యక్తిగత ఆరోగ్యం, సానుకూల దృక్పథం, కుటుంబ వ్యవస్థ పట్ల గౌరవం అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం అతిథి నల్లపనేని మాధురుని, కళాశాల ప్రిన్సిపాల్ పి.రాధికను, వైస్ ప్రిన్సిపాల్ వి. అనురాధను కళాశాల సిబ్బంది సన్మానించారు.





# మహిళలు అన్నిరంగాల్లో లక్ష్యాలవైపు దూసుకుపోవాలి

- సభాపతి తమ్మినేని సీతారామ్
- సృష్టికి మూలం అమ్మ.... మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి.
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్

**అమరావతి, ప్రజా పాలన ప్రతినిధి :** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, లక్ష్యాల వైపు దూసుకుపోవాలని రాష్ట్ర శాసన సభ సభాపతి తమ్మినేని సీతారామ్ పిలుపు నిచ్చారు. అసెంబ్లీ కమిటీ సమావేశ మందిరంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కార్యక్రమానికి రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి పి. బాలకృష్ణమాచార్యులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సభాపతి మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అటువంటి అమ్మను పూజించడం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయమన్నారు, మహిళలు వచ్చిన ప్రతీ అవకాశాన్ని అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణించాలని పిలుపు నిచ్చారు.మహిళలపై తమకున్న గౌరవాన్ని చాటిచెప్పేలా వచ్చే ఏడాది రెండు రోజులు వేడుకలు జరుపుకునేలా వారికి ప్రత్యేక ఆర్థిక స్వాలంబన కల్పిస్తామని స్పీకర్ తమ్మినేని సీతారావ్ు ప్రకటించడంతో మహిళా ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.మగవారితో సమానంగా మహిళలు పని చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మహిళా మహనీయులు రాణీ రుద్రమదేవి, ఝాన్సీలక్ష్మీభాయి, సరోజనీ నాయుడు, ఇందిరా గాంధీలు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసెంబ్లీలో అత్యున్నత సేవలను అందించిన మహిళా అధికారిణిలు శకుంతల, సాయిలక్ష్మీలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలను అందజేశారు.మహిళలు తెచ్చిన ప్రత్యేక కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి పి.బాలకృష్ణమాచార్యులు, మహిళా కార్యదర్శులు,ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్మసిల్లిన వైసీపీ అభ్యర్థినికి, కన్నీటి పర్యంతమై సపర్యలు చేసిన వార్డు ప్రజలు

- అలిసిపోయి పడిపోతే ఆప్యాయతలు తల్లడిల్లాయి
- సొమ్మసిల్లిన వైసీపీ అభ్యర్థినికి, వార్డు ప్రజల సపర్యలు



**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన ప్రతినిధి :** అలుపెరుగని ప్రచారంలో, వైసిపి అభ్యర్థినిగా 5వ వార్డులో పోటీ చేస్తున్న సూరగాని లక్ష్మి ,కళ్ళు తిరిగి పడిపోతే ఆ వార్డు ప్రజల అభిమానం ఆప్యాయతలు తల్లడిల్లిపోయి, తట్టి లేపాయి. ఆప్యాయతలు,అభిమానంతో చలించిపోయి, కన్నీటి పర్యంతమై సపర్యలు చేసి సేద తీర్చారు. ఈ సంఘటన ప్రకాశం జిల్లా చీరాల మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ప్రచారంలో, వైసిపి అభ్యర్థిని సూరగాని లక్ష్మి అలిసి సొమ్మసిల్లి పడిపోతే వార్డు ప్రజలు తల్లడిల్లిపోయారు. వార్డులోని ప్రజలు ప్రేమగా సూరగాని లక్ష్మిని మందలిస్తూ, కన్నీటి పర్యంతమై సపర్యలు చేసి సేద తీర్చారు. ఎన్నికల ప్రచారానికి అతి తక్కువ సమయం ఉండటంతో, విసుగూ విరామం లేకుండా, తాను పోటీ చేసే వార్డులోని ప్రజలందరినీ, ప్రతి ఒక్కరిని పలకరించాలని, అలుపెరగకుండా విశ్రాంతి లేకుండా, 5వ వార్డు వైసిపి అభ్యర్థిని సూరగాని లక్ష్మి విస్తృతంగా ప్రచారం నిర్వహి స్తున్నారు.ఈ ప్రచారంలో భాగంగా అలసిపోయి కళ్ళు తిరిగి అస్వస్థతకు గురయ్యారు.సొమ్మసిల్లి పడిపోతుండగా ప్రచారంలో, ప్రక్కనే వున్న వార్డులోని మహిళలు,ఆమెను పట్టుకొని సపర్యలు చేసి సేద తీర్చారు. మావార్డు అభివృద్ధి కోసం, నీవు ప్రచారం చేయకపోయినా, నిస్వార్ధంగా సేవ చేసే,మీ లాంటి వారిని గెలిపించుకుంటాం అంటూ ముక్త కంఠంతో పెద్దసంఖ్యలో గుమికూడిన మహిళలు స్పష్టం చేశారు. అమ్మా నీకెందుకు శ్రమ..!, నీకు ఓటు వేయడం అంటే మంచితనానికి వేయటమే. మానవత్వం నిండి, కరోనా కష్టకాలంలో ఏ స్వార్ధం లేకుండా, ప్రజలకు అండగా నిలిచి చేయూతనిఅందించారు. ఓటు వేసి గెలిపించి మా ఋణం తీర్చుకునే అవకాశం దొరికింది.విశ్రాంతి లేకుండా ఎండలో తిరగొద్దమ్మా అంటూ వార్డు మహిళలు, కుటుంబ సభ్యులకు చెప్పినట్లుగా ప్రేమతో చెప్పారు. వార్డు ప్రజలు చూపిన అభిమానం.. అదేంటో గానీ కొద్దిసేపటికే... హుషారు గా సూరగానిలక్ష్మి మళ్ళీ ప్రచారం కొనసాగించటం విశేషం. ఆమె అంకితభావానికి, కృషి,పట్టుదల లకు నిదర్శనం.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించాలి

- ప్రముఖ కంటి వైద్యనిపుణులు డాక్టర్ లావు మేఘన
- విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**గుంటూరు. ప్రజాపాలన ప్రతినిధి :** మహిళలు సమాజ ఒత్తిళ్లను అధిగమించి ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ లావు మేఘన పేర్కొన్నారు. సోమవారం గుంటూరు, పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు మానసికంగా, ఆర్ధికంగా, ఆరోగ్యంగా ఎదగాలని మేఘన అభిలషించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మహిళలు తమ లక్ష్యాలను చేరుకునేందుకు పట్టువిడవకుండా ముందడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# సూరగాని లక్ష్మికి మద్దతుగా, స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్న వార్డు ప్రజలు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కరణం
- ప్రజల మన్ననలను పొందిన సూరగాని నరసింహారావు, లక్ష్మి దంపతులు



**చీరాల(ఒంగోలు)ప్రజాపాలన ప్రతినిధి :** ప్రజల మన్ననలను పొందిన దంపతులు, సూరగాని నరసింహారావు, లక్ష్మి దంపతులని, సామాజిక సేవా దృక్పథం కలిగిన సూరగాని లక్ష్మి, వైసిపి అభ్యర్థినిగా 5వ వార్డులో పోటీ చేయడం, సూరగాని లక్ష్మి గెలుపు, వార్డు అభివృద్ధికి ఖచ్చితంగా దోహదపడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదని, స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామ క్రిష్ణమూర్తి అన్నారు. ఈనెల 10న జరిగే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి, 5వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా వైసిపి అభ్యర్థిని సూరగాని లక్ష్మి గెలుపును కాంక్షిస్తూ, ఇంటింట ఎమ్మెల్యే కరణం, పేరాల 5వ వార్డులో అభిమానులతో కలసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. గతం లో బి.సి.సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గా, బి.సి.ల అభ్యున్నతికి ఎనలేని కృషి సలిపి, పట్టణ ప్రజల మన్ననలను పొందారన్నారు. లక్ష్మి గెలుపును కాంక్షిస్తూ, వార్డుప్రజలు ఎవరికి వారు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్నారు. లాక్ డౌన్ సమయంలో అనాధ, వృద్ధుల ఆశ్రమాలలో అన్నదానాలు, ప్రజలకు అవసరమైన నిత్యవసరాలు, కూరగాయలు అందించి, సూరగాని నరసింహారావు, లక్ష్మి దంపతులు ప్రజల మన్ననలను పొందారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ, అంకితభావంతో సేవలు అందిస్తానని, వైసీపీ 5వవార్డు అభ్యర్థిని సూరగాని.లక్ష్మి చెప్పారు. సూరగాని.లక్ష్మి కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నాయకులు, కార్యకర్తలతో కలసిపాల్గొని, 5వ వార్డు వైసీపీ అభ్యర్థిని సూరగాని లక్ష్మిని, ఓటువేసి గెలిపించమని ఓటర్లను అభ్యర్ధించారు. ప్రచారంలో అందరినీ పేరు పేరునా పలకరిస్తూ ముందు కుసాగారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, యువనేత కరణంవెంకటేష, చీరాల అభివృద్ధికి చూపుతున్న చొరవను దృష్టిలో ఉంచుకుని, వారిమద్దతుతో బరిలో నిలిచిన తనను ఆదరించాలని కోరారు. తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి చేపట్టే చర్యలను, ఓటర్లకు వివరించారు. ప్రధానంగా దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తొలిప్రాధాన్యత ఇస్తామన్నారు. సంక్షేమపథకాలను, అర్హులందరికీ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. వీధి దీపాలు, పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు.ప్రచారంలో స్థానిక వైసిపి నాయకులు, వార్డు పెద్దలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678.
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 9 మార్చి 2021

# తెలుగు ప్రజలకు జేజేలు

'విశాఖ ఉక్కు – మన హక్కు' అంటూ అశేష ఆంధ్ర ప్రజానీకం నినదించింది. ఆంధ్రుల హక్కుగా నాడు 32 మంది బలిదానాలతో, వేలాది మంది రైతన్నల భూత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును నేడు ప్రయివేటుపరం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది. త్యాగధనుల మహోద్యమ స్ఫూర్తితో కేంద్రంపై పోరుకు బరిలోకి దుమికింది. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపుతో శుక్రవారం నాడు చేపట్టిన బంద్ దిగ్విజయంగా జరిగింది. ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకూ రాష్ట్రం నలుమూలలా ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనడం అభినందనీయం. మోడీ సర్కార్ ప్రయివేటీకరణ విధానాలపై తెలుగుజాతి మొత్తం పోరు శంఖారావం పూరించడం ముదావహం. తెలంగాణ రాష్ట్రంలోనూ కార్మిక సంఘాలు పలుచోట్ల ధర్నాలు చేపట్టి విశాఖ ఉక్కు పరిరక్షణోద్యమానికి సంఘీభావం ప్రకటించడం తెలుగు ప్రజల ఐక్యతకు ప్రతీక. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట వరకూ బస్సులను డిపోలకే పరిమితం చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా బంద్‌కు సంఘీభావం తెలియజేసింది. ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగానే సెలవు ప్రకటించాయి. వామపక్షాల శ్రేణులు కలిసికట్టుగా కదిలి బంద్‌ను దిగ్విజయం చేయడంలో ప్రధాన భూమిక పోషించాయి. ప్రజా ప్రయోజనాల పరిరక్షణలోనూ, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటంలోనూ కార్మిక వర్గ నాయకత్వ పటిమను చాటాయి. 'విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు' అంటూ నాడు ఉక్కు పరిశ్రమను విశాఖకు సాధించిపెట్టిన మహోద్యమంలోనూ ముందు నిలిచి పోరాడింది వామపక్షాలేనన్న సంగతి విదితమే.

విశాఖలో జరిగిన భారీ ప్రదర్శనలో వైఎస్‌ఆర్‌సిపి సీనియర్ నేత విజయసాయి రెడ్డి, స్థానిక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇతర ప్రాంతాల్లోనూ పలుచోట్ల వైసిపి శ్రేణులు కదిలాయి. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి బంద్‌లో భాగస్వామ్యమైంది. కేంద్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ ఆందోళనలో రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి రెండూ కదలడం ఆహ్వానించదగ్గ పరిణామం. మున్సిపల్ ఎన్నికల ప్రచార ఒత్తిడి నేపథ్యంలో వైసిపి, టిడిపి భాగస్వామ్యం బంద్‌లో సంపూర్ణంగా కనపడకపోయినా బంద్ జయప్రదం చేయడంలో మాత్రం వాటి ప్రమేయం ఉన్నదన్నది నిజం.


విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ అనేది బూటక ప్రచారమని, అస్సలు అలాంటి ప్రస్తావన వస్తే తామే ఢిల్లీ వెళ్లి నిలదీస్తామని తొలుత బీరాలు పలికిన బిజెపి రాష్ట్ర నాయకత్వం ఇప్పుడు దాక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. బంద్ సందర్భంగా రాష్ట్రంలో ఏకాకిగా మిగిలిపోయింది కాషాయ పార్టీ. జనసేనానిది కూడా అదే పరిస్థితి. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తామంటూ రాజకీయాల్లోకి వచ్చిన జనసేన...బిజెపి పంచన చేరిన నేపథ్యంలో బంద్‌లో రాష్ట్ర నాయకత్వం పాల్గొనలేక మిన్నకుండిపోయింది. అయితే బంద్ సందర్భంగా నిర్వహించిన ఆందోళన కార్యక్రమాల్లో జనసేన శ్రేణులు పలుచోట్ల పాలుపంచుకోవడం విశేషం. ప్రత్యేక హోదా విషయంలో గతంలో టిడిపి ప్రభుత్వం ఇదే మోడీ సర్కార్‌పై నాన్చుడి ధోరణి వ్యవహరించి మూల్యం చెల్లించుకుంది. ఢిల్లీని తలదన్నేలా రాజధాని నిర్మాణానికి సహకరిస్తామని చెప్పి 'పిడికెడు మట్టి, చెంబుడు నీళ్లు'తో సరిపెట్టినా నాడు టిడిపిలో చలనం లేకపోయింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన చివరిలో 'ధర్మ పోరాటం' అని విశ్వప్రయత్నం చేసినా వంచనను ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. ఇంటికి సాగనంపారు. టిడిపి చేసిన తప్పిదాన్ని ఇప్పుడు విశాఖ ఉక్కు విషయంలో వైసిపి పునరావృతం చేయకుండా ఆది నుంచి తెగించి పోరాడాల్సిన ఆవశ్యకతను రాష్ట్ర బంద్ చాటిచెబుతోంది.

తెలుగు ప్రజానీకాన్ని మదరాసీలుగానే గుర్తిస్తూ ఢిల్లీ పెద్దలు చులకనగా చూస్తుంటే ..ఆంధ్ర రాష్ట్ర సాధనతో ఆనాడే తెలుగువాడి సత్తా ఢిల్లీకి తెలిసొచ్చింది. దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా అవతరించి భాషా అవరోధాలతో నలిగిపోతున్న మిగిలిన ప్రజానీకానికి కాంతిదీపంగా నిలిచింది తెలుగువాడే. ఆంధ్రులు ఆరంభశూరులు కారనీ, పట్టు పడితే సాధించుకు తీరుతారనే విషయాన్ని అనేక సందర్భాల్లో కేంద్రంలోని ఆయా ప్రభుత్వాలకు గుర్తు చేశారు. అలాంటిది తెలుగు ప్రజల జనజీవనంలో మమేకమైన 'ఉక్కు' బంధాన్ని విడదీయాలని చూస్తే ఊరుకుంటారా? అందుకే ఇదే పోరాట స్ఫూర్తితో తెగించి పోరాడుదాం. విశాఖ ఉక్కును పరిరక్షించుకుందాం.

# ఇది తెలుగు ప్రజల ఆస్తి - అమ్మే హక్కు కేంద్రానికి లేదు

"ఎవడబ్బ సొమ్మని కులుకుతూ తిరిగేవూ రామచంద్రా" అంటూ భక్త రామదాసు ఆనాడు ఏకంగా ఆ రాముణ్ణే నిలదీసి అడిగేడు. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్ముతో రాముడికి, సీతకి, లక్ష్మణుడికి నగలు చేయించాడు రామదాసు. ఆ విషయాన్నే వచ్చి తానీషా కొలువులో చెప్పమని రామదాసు డిమాండ్ చేసేడు. ఆ దెబ్బకి రాముడంతటివాడు వచ్చి తానీషాకి మొత్తం సొమ్ము చెల్లించి రసీదు తీసుకుని మరీ పోయేడు. ఇది కథే. కాని ఈ కథలో నీతి ఏమిటి?

ప్రజల సొమ్ముతో ఇష్టం వచ్చినట్టు నాటకాలాడడానికి వీల్లేదని, ఆ ప్రజలే డిమాండ్ చేస్తే ఆఖరుకు ఆ దేముడైనా దిగి రావలసిందేనన్నది రామదాసు చరిత్రలోని నీతి. మరి నిత్యం ఆ రాముడి పేరే గత ముప్ఫై ఏళ్ళుగా చెప్పుకుని రాజకీయాలు నడిపి, ఇంకా నడిపిస్తున్న బిజెపి పాలకులు ఈ రోజు విశాఖ ఉక్కు విషయంలో చేస్తున్నదేమిటి?



విశాఖ ఉక్కు ఏదో వీళ్ళ స్వంత సొత్తు అయినట్టు ఆ ఉక్కును అయినకాడికి తెగనమ్మేస్తున్నారు. ఇలా అమ్మే హక్కు వీళ్ళకు ఎవరిచ్చారు? పైగా ఇది విధాన నిర్ణయం అంటూ జివిఎల్ ప్రకటించడం, అదీ చాలదన్నట్టు "ప్రభుత్వ రంగమా? ప్రైవేటు రంగమా? చర్చిద్దాం రండి" అంటూ కుంటి సవాళ్ళు విసరడం చూస్తూ వుంటే తెలుగువారిలో ప్రతీ ఒక్కరికీ చిర్రెత్తుకొస్తోంది. విశాఖ ఉక్కును అమ్మేసే హక్కు ఎవరిచ్చారు? విశాఖ ఉక్కు కోసం కేంద్రం పెట్టిన పెట్టుబడి రూ.5000 కోట్లు మాత్రమే. దానికి ప్రతిగా పన్నులని, డివిడెండ్లని రకరకాలుగా విశాఖ ఉక్కు నుండి తిరిగి తీసుకున్నది రూ.46,000 కోట్లు పైమాటే. మార్వాడీ అప్పు కన్నా ఇది ఘోరం కదా. అదలా ఉంచితే, విశాఖ ఉక్కు కోసం భూములిచ్చిన ప్రజలకు ఎకరానికి ఇచ్చినది రూ.20,000 మాత్రమే. ఈ రోజు స్టీలు ప్లాంటు భూముల విలువ రూ. లక్ష కోట్లకు పైగా ఉంటుందని మార్కెట్ అంచనా. మరి రూ.5000 కోట్లు పెట్టుబడి పెట్టిన ప్రభుత్వానికి రూ.46,000 కోట్లు దక్కితే, 22,000 ఎకరాల భూములిచ్చిన ప్రజానీకానికి ఎంత దక్కాలి? వారికి విశాఖ ఉక్కులో ఉన్న హక్కుతో పోల్చితే కేంద్ర ప్రభుత్వానికి ఉన్న హక్కు ఎంత?

విశాఖ ఉక్కు కోసం మోడీ ప్రభుత్వం చేసినదేమిటి?

ఇంతకూ కేంద్రం పెట్టిన పెట్టుబడిలో బిజెపి అధికారం లోకి వచ్చాక విశాఖ ఉక్కులో ఏమైనా పెట్టుబడి పెట్టిందా? ఒక్క రూపాయి కూడా లేదు. మరి ఏ హక్కుతో జివిఎల్ గారు (ఆయనగారు అధికార ప్రతినిధి) సవాలు చేస్తున్నారు?

విశాఖ ఉక్కుకు స్వంత గనులను కేటాయించమని డిమాండ్ చాలా కాలం నుంచీ ఉంది. మన మోడీ ప్రభుత్వం గద్దెనెక్కాక మైనింగ్ విధానాన్ని చాలా మార్చివేసింది. కార్పొరేట్లకు అమూల్యమైన గనులను కట్టబెట్టడానికి మాత్రమే తోడ్పడే విధానాన్ని తెచ్చింది. విశాఖ ఉక్కుకు స్వంత గనులను కేటాయించడానికి మాత్రం మనసు రాలేదు. కేటాయించమని అడగడానికి జివిఎల్ గారికి గాని, తక్కిన బిజెపి ఎంపీలకు గాని నోరు రాలేదు. ఇప్పుడు విశాఖ ఉక్కును అమ్మెయ్యడానికి మాత్రం కేంద్రం సిద్ధం అయింది. ఆ నిర్ణయాన్ని వెనకేసుకు రావడానికి వీళ్ళు ఇక్కడ తయారు!

మోడీ గద్దెనెక్కాక విశాఖ ఉక్కుకు ఒరగబెట్టింది ఏమీ లేదు సరికదా, పోస్కోతో బేరాలు మోడీ ప్రభుత్వ హయాంలోనే వేగం అందుకున్నాయి. 2017లో ఈ ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతున్నాయి. అంటే విశాఖ ఉక్కును ఏదోవిధంగా కబళించే ఆలోచనలే తప్ప పరిరక్షించి బలోపేతం చేసే దృష్టే లేదు. ఇదే బిజెపి విధానం అని ఇప్పుడు స్పష్టంగా కనపడుతోంది.

ప్రైవేట్ కార్పొరేట్లు చేతులెత్తేశాకనే వచ్చింది ప్రభుత్వ రంగం

ఇక ప్రభుత్వ రంగమా? ప్రైవేట్ రంగమా? అన్న విషయం మీద చర్చిద్దాం అంటూ సవాలు విసురుతున్నారు జివిఎల్ గారు! ఎప్పుడో పాచిపోయిన విషయం ఇది. అసలు భారత దేశంలో ప్రభుత్వ రంగం ఉనికిలోకి వచ్చినదే ప్రైవేటు రంగం తమకు చేతకాదని చేతులెత్తేసిన తర్వాతనే అని జివిఎల్ గారు మరిచిపోయినట్టున్నారు! టాటాలు, బిర్లాలు, విదేశీ కార్పొరేట్లు అందరూ "మేం ఈ భారతదేశం ఆధునీకరణకు అవసరమైన పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టలేం, మా వల్ల కాదు" అని జారుకున్నాకనే ప్రభుత్వ రంగం తెర మీదకొచ్చింది.

305 ప్రైవేటు ఇన్సూరెన్సు కంపెనీలు ప్రజల బీమా సొమ్మును ఇష్టం వచ్చినట్టు స్వాహా చేసి, క్లెయిములు ఎగ్గొట్టినప్పుడే వాటిని జాతీయం చేసి ప్రభుత్వ రంగ ఎల్ఐసి ని స్థాపించారు. అదీ కేవలం రూ.5 కోట్ల పెట్టుబడితో. ఇప్పుడది మహా వృక్షమైంది. ప్రపంచంలోని ఏ ఇతర ప్రైవేటు ఇన్సూరెన్సు కంపెనీకన్నా ఎక్కువ సామర్ధ్యంతో పాలసీదారుల క్లెయిములను చెల్లిస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏ ప్రైవేటు కంపెనీ బీమా సొమ్ము ఇవ్వదు. కాని ఎల్ఐసి ఇస్తుంది. కాని మోడీ ప్రభుత్వం మాత్రం ఎల్ఐసి ని తిరిగి ప్రైవేటు కార్పొరేట్లకే, ప్రజల సొమ్మును గతంలో స్వాహా చేసిన ఘనత వహించిన ప్రైవేటు రంగానికే కట్టబెట్టడానికి సిద్ధం అయింది. పైగా ఇది ఏదో గొప్ప విధాన నిర్ణయం అయినట్టు జివిఎల్ గారు సవాలు విసురుతున్నారు!

ఒక ఇన్సూరెన్సు మాత్రమేనా? ప్రైవేటు బ్యాంకులు దేశంలో పేదరిక నిర్మూలనకు ఏవిధంగానూ సహకరించడం లేదనే కదా 1969లో బ్యాంకులను జాతీయం చేసింది? అప్పుడు ఆ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తే బిజెపి మాతృసంస్థ భారతీయ జనసంఘం మాత్రం వ్యతిరేకించింది. కార్పొరేట్లకు ప్రజల సంపదను దోచిపెట్టడం అనేది ఆ పార్టీ రక్తంలోనే ఉంది.

ఒకటో, రెండో తప్ప తక్కిన ప్రైవేట్ స్టీల్ కంపెనీలన్నీ భారీ నష్టాల్లో కూరుకుపోయి వున్నాయి. బ్యాంకులకు బకాయిలు పడి చేతులెత్తేశాయి (వీళ్ళకు అప్పులిచ్చినప్పుడు మాత్రం ప్రభుత్వరంగ బ్యాంకులే కావాలి). ఇప్పుడు ఆ అప్పుల్ని మాఫీ చేసి ప్రైవేటు స్టీల్ కంపెనీలను కాపాడే పనిలో ఉన్నారు బిజెపి నేతలు. విశాఖ ఉక్కు మెడకు మాత్రం ఉరి బిగిస్తున్నారు.

విశాఖ అభివృద్ధికి మూలం ప్రభుత్వ రంగమే ప్రైవేటు రంగంలో మొదలైన సింధియా నావిగేషన్ కంపెనీని యజమాని వాల్‌చంద్ హీరాచంద్ నడపలేక మొరపెట్టుకుంటే దానిని జాతీయం చేసి హిందూస్తాన్ షిప్‌యార్డుగా ఇప్పటికీ దిగ్విజయంగా నడుపుతున్నారు.

అమెరికన్ కంపెనీగా ఉండిన కాల్టెక్స్ ఆయిల్ రిఫైనరీ దేశ అవసరాలకు తగినట్టు విస్తరించడానికి సిద్ధం కాకపోతేనే దానిని జాతీయం చేసి హెచ్‌పిసిఎల్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆ సంస్థ విస్తరించిన వైనం చూస్తే జివిఎల్ గారికి ప్రభుత్వ రంగం అంటే ఏమిటో కాస్తంతైనా తెలుస్తుంది. విశాఖ–చెన్నై కోస్టల్ కారిడార్ కి హెచ్‌పిసిఎల్ విస్తరణ పునాది.

కొద్ది సంవత్సరాల క్రితం 'హిందూస్తాన్ జింక్' అనే ప్రభుత్వ రంగ సంస్థను 'వేదాంత' అనే ప్రైవేటు కంపెనీకి అమ్మేశారు. ఇప్పుడు 'వేదాంత' యజమాని ఆ జింక్ సంస్థను మూసేసి ఆ స్థలాలను సైతం అమ్మకానికి పెట్టాడు. ఇదీ ప్రైవేటు ఘనత, ఇక కాలుష్యంతో విశాఖ ప్రజలను పరుగులెత్తించిన ఘనత మరో ప్రైవేటు కంపెనీ 'ఎల్.జి పాలిమర్స్' కి చెందుతుంది. రాష్ట్ర ప్రజానీకాన్ని పక్కదోవ పట్టిస్తున్న బిజెపి ఇవన్నీ జివిఎల్ వంటి పెద్దవారికి తెలియవని అనుకోవాలా? తెలిసీ చర్చకు సిద్ధం అంటున్నారంటే అసలు సంగతి ఏమిటి? విశాఖ ఉక్కు పై జరుగుతున్న ఉద్యమాన్ని పక్కదోవ పట్టించడమే ఈ సవాలు వెనక అసలు ఉద్దేశ్యం. ప్రభుత్వ రంగమా, ప్రైవేటా అని, నష్టాలు వస్తే ఏంచేయాలి అని చాలా అమాయకంగా అడిగినట్టు చర్చలు రేగ్గొట్టి గందరగోళం సృష్టించడం.

నష్టాలు వచ్చిన ప్రైవేటు కంపెనీలను మాత్రం కాపాడతారు. విశాఖ ఉక్కుకు నోషనల్ నష్టాలు వచ్చినా అమ్మేయాల్సిందేనంటారు. ఇక్కడ బ్యాంకు అప్పులను మాఫీ చేయడం గురించి నోరు మెదపరు. విశాఖ ఉక్కుకు ప్రస్తుతం ఆపరేషనల్ లాభాలు వస్తున్నాయన్న వాస్తవాన్ని గమనించనట్టే నటిస్తారు.

ఈ దొంగనాటకం ఇక కట్టిపెట్టండి! విశాఖ ఉక్కు ప్రజల ఉమ్మడి ఆస్తి. తెలుగువారంతా కలిసి ఉద్యమించి ఉమ్మడి రాష్ట్రంలో సాధించుకున్న ఆస్తి. మీకు ఆ పోరాటంలోనూ ఎటువంటి పాత్రా లేదు, ఇప్పుడు అమ్మేసే హక్కూ లేదు.

విశాఖ ఉక్కు కోసం అమరులైన 32 మంది త్యాగమూర్తులది ఈ విశాఖ ఉక్కు. ఆ ప్రాణాలకు విలువ కట్టి చెల్లించగలిగినంత సొమ్ము మీ కార్పొరేట్ల దగ్గరుందా? అసలు విలువ కట్టగలిగే దమ్ము ఉందా?

వేల ఎకరాల భూములను, తమ కుటుంబాలు తరతరాలుగా బతుకుతున్న ఆ భూములను విశాఖ ఉక్కు కోసం అప్పజెప్పిన వేలాది నిర్వాసితులది ఈ విశాఖ ఉక్కు. ఆ కుటుంబాల భావి తరాలవారికి చెప్పేందుకు జివిఎల్ గారి దగ్గర సమాధానం ఉందా?

తమ రెక్కల కష్టంతో విశాఖ ఉక్కును నడిపిస్తున్నారు ఉక్కు కార్మికులు. ఆసియా ఖండంలోనే విశిష్టమైన ప్లాంట్‌గా పేరు తెచ్చిపెట్టారు. ఆ ప్లాంట్ నడుపుతూ, ప్రమాదకరమైన జోన్‌లలో సైతం ప్రాణాలకు తెగించి శ్రమించారు. అనేకులు ప్రాణాలను కోల్పోయారు. తమ పరిశ్రమను నడుపుతూ ప్రాణం కోల్పోయిన ఒక్క కార్పొరేట్ యజమాని పేరైనా చెప్పగలరా జివిఎల్ గారు? విశాఖ ఉక్కుకు ఇబ్బందులు వచ్చిన ప్రతీసారీ పోరాడి రక్షించుకుంటున్నారు ఉక్కు కార్మికులు. ఆ ఐక్య కార్మిక వర్గానికి చెందిన సంపద విశాఖ ఉక్కు. వెంట్రుకవాసి సహాయం కూడా విశాఖ ఉక్కుకు చేయని బిజెపి ప్రభుత్వానికి అమ్మేసే హక్కు ఎక్కడి నుంచి వచ్చింది?

ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం విశాఖ ఉక్కు అమ్మకం నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మనం ఉన్నాం. అంటే ప్రజాభిప్రాయాన్ని గౌరవించి దానికి అనుగుణంగా ప్రభుత్వాలు నడుచుకోవాలి. ప్రజల మనోభావాలు గాయపడడం గురించి బిజెపి నేతలే అందరికన్నా ఎక్కువగా (ఎక్కువ సార్లు అసందర్భంగా) మాట్లాడుతుంటారు. మరి ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు మాత్రమే గాక పది కోట్ల మంది తెలుగు ప్రజల మనోభావాలు కూడా కేంద్రం నిర్ణయం కారణంగా గాయపడ్డాయి. మరి ఇప్పుడైనా మోడీ సర్కారు ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తుందా? లేక ఈ తెలుగువాడు గాయపడినా నాకేం లెక్కలేదు అని బేఖాతరు చేస్తుందా?

## మగువ



అవని పై ఆడదిగా జన్మించే మగువ
ఆదిశక్తి గా అవని పై అవతరించే మగువ
ఇలలో ఇల్లాలు గా మారేను మగువ
ఈ జగతిలో అమ్మ గా మారేను మగువ
ఉద్యమాల్లో పోరాటం చేసేను మగువ
ఊహలకే ఊపిరి పోసేను మగువ
ఋషులు మనస్సు దోచెను మగువ
ఎదిరించే శక్తిని పొందేను మగువ
ఏకాగ్రతతో ముందుకు సాగేను మగువ
ఐక్యతతో ఐశ్వర్యం పొందేను మగువ
ఒంటరిగా పోరాడ గలిగేను మగువ
ఓటమి ఎరుగని శక్తి రూపిణీ మగువ
ఔరా అనిపించే ఓర్పు గలదీ మగువ
అందమైన అపరంజి బొమ్మ ఈ మగువ
కనికరించే హృదయం కలిగేను మగువ
గగనంలో విహంగమై విహరించే మగువ
చందమామను ముద్దాడగ చేరేను మగువ
జగమంతా ఖ్యాతిని పంచేను మగువ
తనదైన తెగువను చూపించును మగువ
ధర్మం తో రాజ్యాలు ఏలును మగువ
నటనలో నవరసాలు పండించును మగువ
పసిపిల్లలకు పాలిచ్చి పెంచును మగువ
పరిపాలనలో పరాక్రమాన్ని చూపించు మగువ
భరత మాత ముద్దు బిడ్డగా ఎదుగును మగువ
మమకారాలెన్నో అందించు మగువ
యమలోకానికే చెమట పుట్టించే మగువ
ఎన్నో రూపాలలో ఒదుగును మగువ...

**యం. తారాసింగ్**

# అటు విశాఖ... ఇటు అమరావతి...

అమరావతి గ్రాఫిక్స్ రాజధాని, అక్కడ కట్టింది ఏమీ లేదు. అంతా టీడీపీ వారితోనే నింపేసిన ప్రాంతం అంటూ వైసీపీ నేతలు గత రెండేళ్ళుగా చెబుతూ వచ్చారు. కానీ హఠాత్తుగా అమరావతిలో భారీ నిర్మాణాలను పూర్తి చేయడానికి జగన్ సర్కార్ నిర్ణయించడం ఏపీ రాజకీయల్లో కొత్త మలుపుగా చెబుతున్నారు. జగన్ యూ టర్న్ తీసుకున్నారని పసుపు తమ్ముళ్ళు ఎకసెక్కం ఆడుతూంటే ఈ పరిణామాలతో వైసీపీలోనూ ఏం జరుగుతోందో అర్ధం కావడంలేదుట. వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో జమిలి ఎన్నికలు వస్తాయని హస్తిన వార్తల సమాచారం. మరి అది జగన్ కి తెలియకుండా ఉంటుందా. అందుకే జగన్ అమరావతి రాజధాని మీద హఠాత్తుగా మోజు పెంచుకున్నారని అంటున్నారు. మూడు వేల కోట్లతో నిర్మాణం పనులు పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తే పనులు మొదలయ్యేటప్పటికి ఈ ఏడాది చివర అవుతుంది.

అంటే 2022 కొత్త ఏడాదిలో అమరావతి నిర్మాణాలు అలా సాగుతూండగానే జమిలి ఎన్నికలు వస్తాయన్న మాట. దాంతో అమరావతి వాసులకు ధీమా పెరుగుతుంది. జగన్ సర్కార్ మీద నమ్మకం కలుగుతుంది అన్న ఆలోచనతోనే ఇలా చేస్తున్నారు అంటున్నారు. విశాఖ రాజధానికి జగన్ తలాఖ్ అనేశాడు అని మరో వైపు టీడీపీ అనుకూల మీడియా తెగ ఊదరగొడుతోంది. విశాఖకు మకాం మార్చడం కష్టమన్న అభిప్రాయానికి జగన్ రాబట్టే అమరావతి రాజధాని విషయంలో ఆసక్తిని చూపిస్తున్నారని కూడా వార్తలు వండి వారుస్తున్నారు. టీవీ డిబేట్లలో విశ్లేషణలు కూడా పుంఖానుపుంఖాలుగా వస్తున్నాయి. కానీ జగన్ విశాఖను ఏ మాత్రం వదిలిపెట్టరని మంత్రి పేర్ని నాని తాజాగా భారీ స్టేట్మెంట్ ఒకటి ఇచ్చేశారు. తాము విశాఖ పాలనా రాజధానికి కట్టుబడి ఉన్నామని కూడా ఆయన చెబుతున్నారు. మొత్తానికి జగన్ సర్కార్ అమరావతి మీద ఊహించని ట్విస్ట్ ఇచ్చేసి అక్కడా ఇక్కడా మేమే అన్నట్లుగా పెద్ద సినిమానే టీడీపీకి చూపిస్తోంది అంటున్నారు. జగన్ కి అన్ని ప్రాంతాలు సమానమే అని వైసీపీ నేతలు అంటున్నారు. దానికి తోడు పంచాయతీ ఎన్నికల్లో కూడా వైసీపీకే ఇక్కడి పల్లెలు పట్టం కట్టాయి. దాంతో జగన్ కూడా తనకు ఓటేసిన జనాల కోణం నుంచి కొత్త ఆలోచనలు చేస్తున్నారు అంటున్నారు. ఇపుడున్న పరిస్థితుల్లో కొత్త భవనాలు విశాఖలో అయినా కట్టడం కష్టమే దాంతో ఉన్న వాటిని పూర్తి చేస్తే తక్కువ ఖర్చుతో బయటప డవచ్చు అన్నది ఆయన ఆలోచన అని చెబుతున్నారు. ఇక విశాఖను పాలనారాజధాని అన్నది ఇప్పటికైతే తేలలేదు అది ఎపుడు జరిగినా కూడా పరిమితంగానే అక్కడ ఎస్టాబ్లిష్ మెంట్ ఉంటుందని కూడా అంటున్నారు. మొత్తానికి జగన్ అమరావతి పేరిట ట్రంప్ కార్డ్ ని బయటకు తీయడం వల్ల వచ్చే రిజల్ట్ ఏంటి అన్నది మునిసిపోల్స్ తో వెంటనే తెలుస్తుంది అంటున్నారు.

## మల్లెల మహాలక్ష్మి ఉమెన్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో సచివాలయ, వాలంటీర్స్ కు ఘన సన్మానం



**నరసరావుపేట, ప్రజాపాలన ప్రతినిధి :** మల్లెల మహాలక్ష్మి ఉమెన్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా సచివాలయ సిబ్బందికి ,వార్డు వాలంటీర్స్ కు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమస్త అధ్యక్షులు, వై ఎస్ ఆర్ సి పి ఎస్సి సెల్ అధ్యక్షులు మల్లెల అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మహిళలను గౌరవించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి దేవదానం, గుం డాల సుకుమార్, చల్లగుళ్ల సతీష్, బొమ్మ జయ రావు, బొమ్మ బాబు పంగులూరు విజయ్ కుమార్ మేరీ బాబు , రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడికి అందుబాటులో కూరగాయల ధరలు



**పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి :** గత ఏడాది కాలంగా కూరగాయల ధరలు పెరిగి సామాన్యుడు అనేక ఇబ్బందులకు గురయ్యాడు. అయితే ప్రస్తుతం గత వారం రోజులుగా ధరలు సగానికి పైగా తగ్గాయని పొన్నూరు రైతు బజార్ ఇంచార్జి ఎస్టేట్ ఆఫీసర్ ఉదయ్ తెలిపారు.సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూరగాయల ధరలు పొన్నూరు రైతు బజార్ లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయని ఎస్టేట్ అధికారి ఉదయ్ తెలిపారు..... టమాటా 12 ,వంకాయ 15 ,బెండకాయ 20 ,మిర్చి 15 ,కాకరకాయ 16/24 ,బీరకాయ 20/28,క్యాలి ఫ్లవర్ 10/15 ,క్యాబేజీ 10 ,క్యారెట్ 20 ,దొండకాయ 16 ,దుంప 20 ,గోరు చిక్కుడు 28 ,చిక్కుడు కాయ 16/20/26..... ,దోసకాయ 12 ,సొరకాయ 5/12 ,పొట్లకాయ 19 ,అరటికాయ 5 ,చేమ దుంప 26 ,ములక్కాయ 12 ,ఆకు కూర 5/6 ,బీట్ రూట్ 25, కీరా దోస 26 ,బీన్స్ 42 ,క్యాప్సికం 42 ,నిమ్మకాయల 12....40...పాలకూర ,చిక్క కూర ,తోటకూర 7 రూపాయలు కొత్తిమీర 10/15...పొదీన 5/15....మరిన్ని వివరాల కోసం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## రోటరీ యువజన వారోత్సవ విజేతలకు బహుమతులు



**వేటపాలెం, ప్రజాపాలన:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గత వారం రోజులుగా స్థానిక జెడ్ పి బాలికోన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ అఫ్ వేటపాలెం అధ్వర్యంలో యువజన వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ పొగడదండ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ చిన్నపటి నుంచే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు ఏర్పడాలనే ఆకాంక్షతో రోటరీ క్లబ్ యువతలో నైపుణ్యతను వెలికితీయడానికి వివిధ రకాల పోటీలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే పోటితత్వాన్ని అలవరచుకోవాలన్నారు. దీనిలో భాగంగా క్విజ్, చదరంగం, చిత్ర లేఖనం, సింగింగ్, కబడ్డీ తదితర క్రీడలు నిర్వహించామన్నారు. ఈ పోటిలలో 54 మంది విద్యార్థులు బహుమతులు పొందారన్నారు. అలాగే సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి దుర్గప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, రోటరీ క్లబ్ అఫ్ వేటపాలెం సభ్యులు, షేక్ ఖదీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## అనుపాలెంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**రాజుపాలెం, ప్రజాపాలన ప్రతినిధి :** ఈ రోజు మధ్యాహ్నం గం: 03.30 లకు అను పాలెం పీఎంసీ స్కూలు లో జరిగిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీ మతి సానికొమ్ము సుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి హెచ్ఎం చైర్మన్ ఆలా సైథమ్మ బ్రహ్మయ్యను ఘనంగా సన్మానించ టం జరిగింది.

## మహిళల మెరుగయిన జీవనం కోసం చేసిన పోరాటాల ఫలితమే

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది మహిళల మెరుగయిన జీవనం కోసం చేసిన పోరాటాల నుండి పుట్టింది. ఇది మొదట శ్రామిక మహిళా దినోత్సవంగా పిలువబడింది. అయితే మిగిలిన అన్ని దేశాలతో పోల్చితే భారతదేశం లో స్త్రీల మెరుగైన జీవన విధానం మాత్రం వారు ఆచరిస్తున్న మత ఆధారిత సాంప్రదాయ కట్టుబాట్లను పాటించడం పాటించక పోవడం పైనే ప్రధానంగా ఆధారపడి ఉంది. నేటి ఆధునిక స్త్రీ అనుభవిస్తున్న స్వేచ్ఛ, కేవలం సాంప్రదాయాల్లో గానీ, కట్టుబాట్లలో గానీ వారు మార్చుకున్న పరిమితులు మాత్రమే కారణం అని నిస్సందేహంగా ఒప్పుకోవాలి.



అయితే ఇప్పటికీ స్త్రీలకు సంపూర్ణ స్వేచ్ఛ, భద్రత, రక్షణ, ఆదరణ, గౌరవం దక్కడం లేదని, ఇప్పటికీ కొన్ని కట్టుబాట్ల మధ్య చిక్కుకుని, ఉన్న ఒక్క గాని ఒక్క ఈ జీవితాన్ని కూడా వారికి నచ్చినట్లు జీవించలేక పోతున్నారని నిస్సందేహంగా ఒప్పుకోవాలి. ఎందుకంటే, ఒక స్త్రీకి నిజంగా స్వేచ్ఛ స్వతంత్రం గౌరవం సాటి మనుష్యులు ఇస్తున్నారా అని ప్రశ్నించుకుంటే, లేదనే అర్థం అవుతుంది.

అది ఎలా అంటే! ఈ అంతర్జాతీయ మహిళ దినోత్సవం రోజు మహిళల మెరుగయిన జీవితం అనే విషయాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తే ఒక స్త్రీకి తన విద్య, ఉద్యోగం, వివాహం, సంపద వంటి విషయాల వరకూ పోకుండా, కేవలం తన ఒంటి మీద తనకు హక్కు ఉందా లేదా? అనే ఒకే ఒక్క ప్రశ్న వేసుకుని చూద్దాం.

కాసేపు ఉంది అనుకుందాం.

మరి ఇష్టం లేని వివాహాలు ఎందుకు జరుగు తున్నాయి?

ఇష్ట పడిన వారిని వివాహమెందుకు చేసుకో నివ్వరు?

వివాహం చేసుకున్న స్త్రీలు అందరూ వారికి నచ్చినట్లుగా సుఖపడుతున్నారా?

స్త్రీలు అంటేనే అందానికి అసలు నిర్వచనం అంటారే. మరి వారికి నచ్చిన కట్టు బొట్టు అలంకరణలకు సాంప్రదాయాలు ఎందుకు అడ్డు పడతాయి?

ఈ చిన్న చిన్న కారణాలతో స్త్రీలకు చెడు ఏమీ జరలేదు కదా! అని దబాయించి ప్రశ్నించే వారి నోరు ముయ్యించ గలరని తెలుసు.

మరి స్త్రీలపై ఇంతలా అత్యాచారాలు ఎందుకు జరుగుతున్నాయి?

అత్యాచారానికి గురైన స్త్రీ తప్పేంటి? నిరాదరణ, అగౌరవం, ఆందోళన ఆమెకు ఎందుకు కలగాలి?

అసలు స్త్రీలు సాటి స్త్రీల కోసం ఎంత దూరం ఆలోచిస్తున్నారు?

తన ఇంట్లో తల్లిని దేవతలా గౌరవించిన స్త్రీ, మరో ఇంట్లో తల్లిని ఎందుకు దెయ్యం లా భావిస్తుంది? ఇంట్లో కూతురిని ప్రాణంలా ప్రేమించగల ఒక తల్లి, వేరే ఇంటి కూతురుని ఎందుకు చంపేసటంతగా ద్వేషిస్తూ ఉంటుంది?

చిన్న పరిచయానికి ప్రాణస్నేహితులుగా మారి పోయే స్త్రీలు బంధాలు బంధుత్వాలతో పరిచయమయిన సాటి మహిళలను శత్రువులుగా ఎందుకు చూస్తున్నారు?

సరే ఇవన్నీ సున్నితమయిన కుటుంబ విషయాలు అనుకుందాం.

మరి సామాజిక బాధ్యతతో స్త్రీలు సాటి స్త్రీల కోసం ఎలా ప్రవర్తిస్తున్నారు?ఎంత దూరం ఆలోచిస్తున్నారు? చూద్దాం!

ఒక స్త్రీ కష్టాన్ని మరో స్త్రీ మాత్రమే అర్థం చేసుకోగలదు. మరి.... ఒక స్త్రీ కి మరొక స్త్రీతో రూపు రేఖలు, సిరి సంపదలు, హంగు ఆర్భాటాలు, వివాహితా? అవివాహిత? తల్లా? గొడ్రాలా? మొదటి భార్యా? రెండవ భార్యా? అంటూ ఎందుకు ఇన్ని విబేధాలు?

ఇవన్నీ కూడా వ్యక్తికీ వ్యక్తికి మధ్య ఉన్న స్వభావం ఆధారిత తేడాలు అనుకుందాం..

మరి స్త్రీలుగా మన సాటి వారి కోసం మనమేమి ఆలోచిస్తున్నాము?

ఒక అనుకొని దుర్ఘటనలో ఒక స్త్రీకి అన్యాయం జరిగింది అనుకోండి, మన బాధ్యత ఏమిటి? కష్టంలో ఉన్న ఆమెకు మద్దతుగా మనం ఏం చేస్తున్నాం? ఆమెకు అండగా మహిళా లోకం మొత్తం నిబడుతున్నామా?

మళ్ళీ అత్యాచారం దుస్సంఘటన పరిశీలనలోకి తీసుకుంటే

అటువంటి బాధితురాలికి తోడుగా ఎంత మంది స్త్రీలు సామాజిక బాధ్యత తీసుకుని ఆమె తరఫున నిందితులకు శిక్ష పడే వరకు తోడుంటున్నారు?

ఇవన్నీ మహిళా సంఘాలు చేస్తున్నాయి అంటారా....?

అది నిజంగా నిజమే అయితే ఎందుకు కొంతమంది స్త్రీలకే ఈ సహాయం అందుతుంది? అన్ని వర్గాల స్త్రీలకూ ఈ సహాయం ఆదరణ సమానంగా అందదెందుకూ?

స్త్రీజాతి మధ్య ఇన్ని బేధాలు ఉంటే అంతర్జాతీయ మహళా దినోత్సవం కు అర్థం ఉంటుందా?

మహిళలే సాటి మహిళలను సమానంగా గౌరవించి ప్రేమించలేకపోతే వారి సమస్యలు ఎలా తీరుతాయి? వారి జీవితాలు ఎప్పుడూ మెరుగు పడతాయి?

స్త్రీల కోసం ఎందరో మహానుభావుల పోరాటాలు, త్యాగాలు చేస్తే ప్రస్తుతం ఈమాత్రం పరిస్థితులు అందుబాటులోకి వచ్చి కొంత పురోగతి తీసుకు వచ్చాయి. మరి స్త్రీల కోసం స్త్రీలు ఎంత ఉదారంగా ఉండాలి? ఇన్ని అంతర్యాలతో ఉంటే ఎన్ని మహిళా దినోత్సవాలు జరుపుకున్నా వారి జీవితాలలో ఆశించిన ఆ మెరుగైన జీవితం ఎప్పటికీ అందని ఎత్తులో నే ఉంటుంది.

పుషులతో సమానత్వం కోరుకునే స్త్రీలు తమలో తామే సమానత్వం అర్థం చేసుకోలేక పోతే వారి చైతన్యం శూన్యం.

ఎన్నో విషయాలను పరిగణించి , మరెన్నో సమస్యలను అర్థం చేసుకుని, »Women and Child Security ధ్యేయంగా నాకు కలిగిన ఈ ఆలోచనలు ఇక్కడ పంచుకుంటున్నాను.

నా తోటి వారిని ఆలోచింప చేసే ఉద్దేశ్యం తో ఈ ఆలోచనలు ఇక్కడ ప్రస్తావించాను.

స్త్రీ లు పురుషుల ఎవరయినా నాతో కలిసి SKK-Saayam Kaalam Kreators dŸ+dŸœ <'Çs•, Women and Child safety and security ప్రధాన ఉద్దేశం తో ప్రారంభించిన నాతో, స్త్రీలు పురుషులు ఎవరయినా కలిసి నడిచే ఆలోచన ఉన్న వారిని అందరినీ కలుపుకుంటూ పోయే ఈ ప్రయాణం లో....మీ అందరి సహకారం ఉంటుందని కోరుకుంటూ...

..Sandhya Nandikolla

## మహిళల ఆత్మగౌరవ, ప్రాణ రక్షణ కోసం హెల్ప్‌డెస్క్





**విశాఖపట్నం మర్చి 8 ప్రజాపాలన ప్రతినిధి :** ఈరోజు పారిశ్రామిక ప్రాంత మల్కాపురం పోలీస్ స్టేషన్ లో ప్రపంచ మహిళా దినోత్సవం రోజు సందర్భంగా అర్బన్ ఏ,సి,,పి, శిరీష అంత్ర జాతీయ హుమెన్స్ డే రోజున కేక్ కట్ చేసి మహిళాలా ఆత్మగౌరవ ప్రాణా రక్షణ కోసం హెల్ప్ డస్క్ ప్రారంభం మరియు సిసి ఫుటేజ్ స్టేషన్ లో ఎక్కడ ఏమి జరిగిన ప్రధాన కూడాలో పెట్టట్టి స్టేషన్ చెక్ చేచేలా పెద్ద స్కిన్ ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ ప్రారంభం ఉత్వంలో పాల్గొన్నా శిరీష మేడమ్ మాట్లాతూ మహిళలు అన్ని రంగంలో ముందు ఉండాలని పిలుపును నిచ్చారు స్త్రీలు దేనిలో ఎందులో తక్కువ కాదని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాత్వం లో సమాజం పట్ల అంకిత బావతతో వెనుకంజ వేయకుంట సిత్తసిద్ధతోను క్రమశిక్షణతో పనిచేసినాడు అన్యాయాలు ఎదురుకోవచ్చని పారిశ్రామిక ప్రాంత వార్డు మహిళా పోలీస్ తో ప్రేమ పూర్వక సందేశం ఇచ్చారు ప్రతి మహిళా విజయంతో ముందుకు సాగాలని చెప్తూ మన డి,జీ, పి,గారు, ప్రతి స్కూల్లోను, ఆంగవాడిలోను, గ్రామం లోను ఎటువంటి పసమస్య రాకుండా ముందుగ జాగ్రత్త చర్యలు తీసికుంటే మహిళా పోలీస్ లుకు మంచి పేరు వస్తుందిని చెప్పారు మల్కాపురం సి, ఐ, కోన దుర్గాప్రసాద్ ద్వారా ఈ హెల్ప్ డస్క్, నిర్వహించడం జరిగిందిని వారి ప్రోత్సాహం ఎక్కువవుంది స్టేషన్ రైటర్ ఉమామహేష్ స్టేషన్ సిబ్బంది పాలొగొన్నారు

## ఉచిత యోగా శిక్షణ తరగతులు



**బాపట్ల, మార్చ్ 8 ప్రజాపాలన ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా యోగ గురువు డి. శైలజ ను సన్మానించి, మాస్టర్ కీ ఛానల్ డైరీని బహూకరించిన మాస్టర్ కి ఛానల్ డైరెక్టర్ గురజాల శ్రీనివాస రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరముల గా బాపట్ల సమగ్ర యోగా శిక్షణా కేంద్రం నుండి యోగా శిక్షణా కార్యక్రమాలను ఉచితంగా నిర్వహిస్తున్న శైలజను అభినందించారు ఈ కార్యక్రమంలో రేణుక, శ్రీదేవి, మాధవి, కృష్ణారావు, మరియు యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఓవైసీ... కేజ్రీలు ఎవరికి లాభం..ఎవరికి నష్టం

**న్యూఢిల్లీ, మార్చి 8 (ప్రజాపాలన ప్రతినిధి) :** దేశ వ్యాప్తంగా ఇప్పుడు ఈ ఇద్దరి నేతల గురించి చర్చ జరుగుతుంది. ఈ ఇద్దరూ బీజేపీకి పరోక్షంగా ఉపయోగపడుతున్నారా? లేదా? కాంగ్రెస్ ను మరింత దిగజార్చేందుకు ఈ రెండు పార్టీలు బాగా ఉపకరిస్తున్నాయంటున్నారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవై?సీ, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ లు విపక్షాలకు ఇబ్బందికరంగా మారారు. బీజేపీకి పరోక్షంగా సాయపడుతున్నారు. అనేక రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు దీనిని నిరూపించాయి.ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ నుంచి తన పార్టీని ప్రారంభించి మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, గుజరాత్ లకు విస్తరించారు. అధికారంలోకి వచ్చే స్థాయిలో ఆ యా రాష్ట్రాల్లో ఎంఐఎం అభ్యర్థులు గెలవలేకపోయినా కాంగ్రెస్, విపక్షాలను మాత్రం అధికారంలోకి రాకుండా నిలువరించగలిగారు. బీహార్ ఎన్నికలనే తీసుకుంటే అక్కడ ఎంఐఎం లేకుంటే ఆర్జేడీ ఖచ్చితంగా అధికారంలోకి వచ్చేది. కాంగ్రెస్ కూటమి రాకుండా అసదుద్దీన్ ఒవైసీ బీహార్ ఎన్నికల ముఖ చిత్రాన్ని మార్చేశారు.ఇప్పుడు గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించడం కూడా కాంగ్రెస్ కు డేంజర్ సిగ్నల్స్ అని చెప్పక తప్పదు. ఆమ్ ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో పార్టీని ప్రారంభించి అధికారంలోకి వచ్చి పంజాబ్, హర్యానా, గోవా, బీహార్, గుజరాత్ వంటి రాష్ట్రాలపై దృష్టి కేంద్రీకరించారు. గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడంతో ఈసారి అసెంబ్లీ ఎన్నికలకు ఆ పార్టీ సమాయత్తం అవుతుంది.ఎంఐఎం ముస్లిం సామాజికవర్గాన్ని ఆకట్టుకుంటుంది. సంప్రదాయంగా కాంగ్రెస్ ఓటు బ్యాంకు కావడంతో ఎంఐఎం కాంగ్రెస్ కు మాత్రమేనష్టం చేకూరుస్తుంది. ఎంఐఎం వల్ల బీజేపీకి ఎటువంటి నష్టంలేదు. ఇక ఆమ్ ఆద్మీ పార్టీ సామాజికవర్గంతో సంబంధం లేకపోయినా ఉద్యోగ, మధ్యతరగతి, మేధావి వర్గాల ఓటు బ్యాంకు ఉంది. ఈ ఓట్లు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్, విపక్షాలకుపడే ఛాన్స్ ఉంది. ధరల పెరుగుదల వంటి అంశాలతో బీజేపీకి దూరమయ్యారు. వీరి ఓట్లను ఆమ్ ఆద్మీ చీల్చడం ద్వారా బీజేపీ లబ్ది పొందుతుందంటున్నారు. మొత్తానికి రాబోయే అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో ఈ రెండు పార్టీల ప్రభావం విపక్షాలకు మాత్రమే నష్టం చేకూరుస్తాయన్న చర్చ జరుగుతుంది.

# కుప్పంలో దెబ్బ తీసినట్టేనా?

**తిరుపతి, మార్చి 8, (ప్రజాపాలన ప్రతినిధి) :** చంద్రబాబునాయుడు తరచూ అనే మాట ఏంటి అంటే తన రాజకీయ జీవితంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాను కానీ జగన్ లాంటి సీఎం ని ఎక్కడా ఎప్పుడూ అసలు చూడలేదని. చెప్పాలంటే ఇది పచ్చి నిజం. చంద్రబాబు 1978 నుంచి ఎమ్మెల్యేగా మంత్రిగా రాజకీయ జీవితం ప్రారంభించారు. ఆయన చెన్నారెడ్డి, అంజయ్య, విజయభాస్కరరెడ్డి, భవనం వెంకటరాం, నేదురుమల్లి జనార్ధనరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి వంటి సీఎంలను చూశారు. వారితో ఆయన కలసి పనిచేశారు. అయినా చంద్రబాబుకు జగన్ లాంటి సీఎం ఎక్కడా టచ్ కాలేదు. అంటే చంద్రబాబు టోటల్ పాలిటిక్స్ కే ఇదొక కొత్త అనుభవం అన్న మాట. పైన చెప్పుకున్న ముఖ్యమంత్రులు అంతా కూడా ఒక రకమైన వైఖరితో ఉన్న వారు. వారికీ చంద్రబాబుకు రాజకీయ పరమైన విభేదాలే ఉన్నాయి. కొందరితో అయితే వ్యక్తిగతంగా మంచి రిలేషన్స్ కూడా చంద్రబాబుకు ఉన్నాయి. కానీ జగన్ తో అలా కాదు. వైఎస్సార్ తో ఉన్న విభేదాలు కూడా జగన్ తో కంటిన్యూ అవుతున్నాయి. దానికి వడ్డీ అన్నట్లుగా జగన్ ని పదహారు నెలల పాటు కాంగ్రెస్ తో కలసి చంద్రబాబు కుట్ర పన్ని జైలుకు పంపించారు అన్నది కూడా ఉంది. దాంతో ఇక్కడ జగన్ని బాబు ఏ మాత్రం వదలలేదు, కాబట్టి జగన్ ఇపుడు తన పవర్ ఏంటో చూపించి తాను కూడా వదలదలచుకోలేదు అని అంటారు. ఏపీలో వైసీపీకి వేవ్ ఉంది. అది పంచాయతీ ఎన్నికలతో రుజువు అయింది. అది చాలు జగన్ మరింత దూసుకుపోవడానికి. అదే సమయంలో చంద్రబాబును తొలి రెండేళ్ళూ అమరావతి రాజధాని చుట్టూ తిప్పిన జగన్ ఇపుడు కుప్పం కోటను కూల్చేయడం ద్వారా రానున్న కాలమంతా అక్కడికే పరిమితం అయ్యేలా చేశారు అంటున్నారు. ఇంతకాలం చంద్రబాబు మహా నాయకుడిగా వెలుగొందేవారు. తాను ఎక్కడ ఉన్నా ఎలా ఉన్నా ఒక్క నామినేషన్ వేస్తే చాలు కుప్పం జనాలు భారీ మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్యేను చేస్తారు అన్న నమ్మకం ఉండేది. జగన్ పంచాయతీ పుణ్యమాని ఆ నమ్మకం ఇపుడు భారీ ఎత్తున ఓడిపోయింది. దాంతో చంద్రబాబు ఇకపైన ఓ సాధారణ ఎమ్మెల్యే మాదిరిగా కుప్పానికి వరస టూర్లు వేయాల్సిందే. చంద్రబాబు ఫస్ట్ ప్రయారిటీ ఇపుడు కచ్చితంగా కుప్పమే అవుతుంది. కుప్పంలో మళ్ళీ తాను గెలిచి తీరాలి, మంచి మెజారిటీ రావాలి. ఇదే రకమైన ఆలోచనలలో చంద్రబాబు ఉంటే మిగిలిన ఏపీవ్యాప్తంగా ఉన్న పార్టీని ఎవరు చూసుకుంటారు. నాయకుడు అన్న వాడు మొత్తం పార్టీని నడిపించాలి. జనాలను కదిలించాలి. కానీ చంద్రబాబు ఇపుడు కుప్పం వెంట పరుగులు తీస్తే ఆటోమేటిక్ గా రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు ఆలోచించే తీరిక ఓపిక రెండూ తగ్గిపోతాయి. వైసీపీకి కూడా అదే కావాల్సింది. చంద్రబాబును అధినాయకుడి స్థాయి నుంచి ఒక ఎమ్మెల్యే స్థాయికి తగ్గించేయడమే వైసీపీ అక్కడ సాధించిన విజయం. చంద్రబాబు కేవలం తన గెలుపు కోసం పరితపిస్తూ 174 సీట్లను వదిలేస్తే అక్కడ వైసీపీ పంట పండినట్లే. మొతానికి కుప్పం దెబ్బ వైసీపీకి ఇంతలా ప్లస్ అవుతోంది అన్న మాట

# సొంత జిల్లాల్లో రెబల్స్

**కడప, మార్చి 8, (ప్రజాపాలన ప్రతినిధి) :**సీఎం సొంత జిల్లా కడపలో మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీకి రెబల్స్ బెడద తప్పేట్లు లేదు. బద్వేలు మున్సిపాలిటీలో అధికార పార్టీ నుంచే ఎక్కువ మంది నామినేషన్లు వేశారు. బీ-ఫామ్ ఇవ్వకపోయినా? స్వతంత్రులుగా అభ్యర్థులు బరిలో ఉండటంతో స్థానిక వైసీపీ నేతలకు రెబల్స్ టెన్షన్ పట్టుకుంది. కడప జిల్లా బద్వేలు మున్సిపాలిటీకి ముచ్చటగా మూడోసారి ఎన్నికలు జరగుతున్నాయి. ఇక్కడ 35 వార్డులు ఉండగా 90 మంది వైసీపీ తరఫున నామినేషన్లు వేశారు. ఆ తర్వాత 35 మంది వైసీపీ అభ్యర్థుల జాబితాను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి విడుదల చేశారు. మిగిలిన వారు బరిలో నుంచి తప్పుకోవాల్సి ఉన్నా? పార్టీ నిర్ణయం నచ్చని చాలా మంది రెబల్స్‌గా బరిలో ఉండాలని భావిస్తున్నారు. క్లిష్టపరిస్థితుల్లో పార్టీకి సేవ చేసినా? తమను గుర్తించడం లేదని కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి రెబల్స్‌ను బుజ్జగించే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. పార్టీ నిర్ణయాన్ని కాదని ఎవరైనా పోటీలో ఉంటే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా కొందరు ధిక్కరణ ధోరణిలోనే ఉన్నారు. బద్వేలు మున్సిపాలిటీలో పార్టీకి పూర్తి మెజారిటీ వస్తుందని భావించిన వైసీపీ చైర్మన్‌గా బడా కాంట్రాక్టర్ అయిన రాజగోపాల్‌రెడ్డిని గత ఏడాదే ఖరారు చేసింది. అయితే పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన వారికి కాకుండా కొత్తగా వచ్చిన వారికి చైర్మన్ పదవి ఎలా కట్టబెడతారంటూ అప్పట్లో స్థానిక నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. మ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తీసుకున్న నిర్ణయంతో పార్టీ అధిష్టానం కూడా ఏకీభవించింది. కానీ ప్రస్తుతం గోవిందరెడ్డి రెబల్స్‌ను కట్టడి చేయడంతో పూర్తిగా విఫలమవుతున్నట్లు వైసీపీ శ్రేణులు భావిస్తున్నాయి. మరోవైపు వైసీపీలో అసంతృప్తిని గమనించిన టీడీపీ చైర్మన్ అభ్యర్థిని ఖరారు చేయకుండా కౌన్సిలర్ అభ్యర్థులతో ముమ్మరంగా ప్రచారం చేయిస్తోంది.

# కాసులు కురిపిస్తున్న పుచ్చకాయలు

**కడప, మార్చి 8, (ప్రజాపాలన ప్రతినిధి) :** ఈ ఏడాది సాగు చేసిన పుచ్చకాయల పంట ఆశలు నింపుతోంది, సీజనుకావడంతో నియోజకవర్గ పరిధిలో సుమారు 627.4హెక్టార్లలో కళింగర పంట సాగవుతున్నట్లు ఉద్యానశాఖ అధికారులు వెల్లడించారు. ఆ మేరకు చక్రాయపేట మినహా మిగిలిన ఆరు మండలాల్లో సాగు చేసిన కళింగర పంట రైతన్నకు ఊతమిస్తోంది. ఈ దఫా వైరస్ గండం కూడా తప్పినట్లు రైతులు తెలిపారు. అదీగాక కృష్ణాజలాలు అందుబాటులో ఉండటంతో సాగు విస్తీర్ణం కూడా కాస్త పెరిగినట్లు తెలుస్తోంది. ఇది వరకు నియోజకవర్గ వర్గ పరిధిలో 300హెక్టార్లలో మాత్రమే సాగు కన్పించేంది. ప్రస్తుతం 600పైచిలుకు హెక్టార్లలో సాగు ఉందంటే వందకు పైబడి హెక్టార్లలో కళింగర సాగు విస్తీర్ణం పెరిగినట్లుగా అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర టన్ను రూ.6వేల నుంచి రూ.8వేల వరకు పలుకుతున్నటు రైతులు చెబుతున్నారు. దిగుబడి ఇంటికి చేరి కనీసం మద్దతు ఉండే వరకు సాగు ఉంటుందో లేదోనని వారు ఆందోళన చెందుతారు. ఆశించిన ధర లభిస్తే కాస్త కుదుటపడతారు. లేదంటే కష్టాలు కన్నీళ్లుదిగమింగుకోవాల్సి వస్తుంది. అన్నదాతను ఏదో ఒక రూపంలో కష్టాలు వెంటాడుతూనే ఉంటాయి. వర్షాభావ పరిస్థితులు, కరువు ఇవన్నీ చాలవన్నట్లు వైరస్ మహమ్మారి వంటి వైపరీత్యాలు అన్నదాతను అతలాకుతలం చేస్తాయి. అయితే అన్నిటికీ ఎదురొడ్డి సాగులో సామర్థ్యం చూపించగల సత్తా రైతుకు ఉందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే కళింగర సాగుపై రైతులు దృష్టి సారించారు. వేసవిలో కళింగరకు గిరాకీ ఉంటుంది. సుదూర ప్రాంతాలకు కూడా కళింగర కాయలను ఎగుమతి చేస్తారు. ఇక్కడ పండించిన కళింగర



కాయలకు ఇతర రాష్ట్రాల్లో మంచి డిమాండ్ కూడా ఉంటుంది. ఈ లక్ష్య సాధనంలో కళింగర రైతులు శ్రమను దారబోస్తారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో పుచ్చయలకా సాగు గురించి ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి పలు విషయాలు వెల్లడించారు. చక్రాయపేట మినహా మిగిలిన ఆరు మండలాల్లో కళింగర సాగవుతోందన్నారు.

పులివెందుల మండల పరిధిలో 98.1హెక్టార్లు, లింగాలలో 303.5హెక్టార్లు, సింహాద్రిపురంలో 11.2హెక్టార్లు, తొండూరులో 136.4హెక్టార్లు, వేంపల్లెలో 6.2హెక్టార్లు, వేముల మండలంలో 71.6హెక్టార్ల చొప్పున సాగవుతోందని చెప్పారు. ఇక పెట్టుబడి ఖర్చుల విషయానికి వస్తే కళింగర విత్తనాల ధర ప్యాకెట్ రూ.25వేలు అని ఇందులో ఆరెకరాలకు నగం ప్యాకెట్ విత్తనాలతో రైతులు సాగు చేస్తారని పేర్కొన్నారు. అంటే రూ.12500 చొప్పున విత్తనాలను కొనుగోలు చేస్తారన్నారు. ఎకరాకు సాగు ఖర్చు మొత్తం రూ.50వేల నుంచి రూ.60వేల వరకు వస్తుందని వెల్లడించారు. 70నుంచి80రోజుల వ్యవధిలో కళింగర కాయలు కోత మొదలవుతాయన్నారు.. సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాల్సి ఉందని, నీటి వసతి ఆధారంగా కనీసం వారానికి ఒక సారి తడి అందించాల్సి ఉందని పేర్కొంటున్నారు. అన్ని అనుకూలిస్తే ఎకరాకు రూ.10వేల నుంచి రూ.20వేల వరకు రాబడి రావచ్చని రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన సాగు ఖర్చు బేరీజు వేసుకుంటే రైతుకు ఆదాయమే లభిస్తుందని చెప్పవచ్చు. పంట పూర్తి దిగుబడి వరకు ఆశాజనకంగా ఉంటే రైతుకు ఊరట లభిస్తుంది. ఈ దఫా వైరస్, చీడల ప్రభావం పెద్దగా చూపకపోవడం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా కళింగర రైతుకు ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం ఉంది. అలాగే సీజను ముగిసే వరకు మరింత ఎక్కువ గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

# స్వరూపకు గ్యాప్ పెరిగినట్టేనా?

**విశాఖపట్టణం, మార్చి 8, (ప్రజాపాలన ప్రతినిధి) :** విశాఖపట్నానికి చెందిన శ్రీ శారదాపీఠం స్వామీజీ స్వరూపానందేంద్ర మహా సరస్వతి కాస్తా భిన్నమైన వారు. ఆయన ఎక్కువగా ప్రచారాన్ని కోరుకుంటారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక విశాఖ స్వామీజీకి రాజకీయ భక్తులు ఎక్కువ. అందునా మొదట్లో కాంగ్రెస్ వారు ఉంటే ఇపుడు వైసీపీ వారు బాగా కనిపిస్తున్నారు. దాంతో ఆయన తెలుగుదేశానికి ప్రత్యర్ధిగా ఉన్నారా అన్న చర్చ మొదటి నుంచి ఉంది. దానికి తగినట్లుగా విశాఖకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు కొందరు ఆయన మీద విమర్శలు చేయడం కూడా జరుగుతూ వచ్చింది. చంద్రబాబు 2014 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావడానికి స్వరూపానందేంద్ర స్వామీజీ తన వంతు కృషి చేశారని చెబుతారు. నాడు బ్రాహ్మణ సంఘాలను, ధార్మిక సంస్థలను కూడా తెలుగుదేశం వైపుగా స్వామి నడిపించారని అంటారు. అప్పట్లో జగన్ క్రైస్తవ మతారాధకుడిగా ఉండడంతో హైందవ ధర్మ రక్షణ కోసం టీడీపీకి స్వరూపానందేంద్ర మద్దతు ఇచ్చారని చెబుతారు. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన ముహూర్తం మంచిది కాదంటూ అప్పట్లో స్వామి చేసిన కామెంట్ తెలుగుదేశం వర్గాల్లో కాక పుట్టించింది. రాష్ట్రంలో నాడు వరస దుర్ఘటనలు జరిగిన నేపధ్యంలో స్వామి ఈ రకమైన వ్యాఖ్యలు చేశారు. దాంతో చంద్రబాబుతో అలా గ్యాప్ వచ్చిందని అంటారు. ముఖ్యమంత్రి అయ్యాక బాబు తనను పట్టించుకోకపోవడం వల్లనే స్వరూపానందేంద్ర స్వామి ఇలా అన్నారని కూడా ప్రచారంలో ఉంది. ఇక అయిదేళ్ల టీడీపీ ఏలుబడిలో స్వరూపానందేంద్ర స్వామి ఆశ్రమం మీద కూడా నిఘా పెట్టారని, పీఠానికి చెందిన స్థలాన్ని కూడా వివాదంగా చూపే ప్రయత్నం చేశారని ప్రచారంలో ఉంది. దీంతో స్వామి జగన్ వైపు మళ్ళారని అంటారు. ఆ మీదట జగన్ స్వామీజీకి దగ్గర కావడంతో పాటు రాజశ్యామల హోమాన్ని చేయించడం, కనీ వినీ ఎరుగని రీతిన సీట్లు దక్కి జగన్ సీఎం కావడం వంటివి జరిగిపోయాయి. జగన్ పాదయాత్ర దగ్గర నుంచి ఆయన తలపెట్టే ప్రతీ కార్యక్రమానికి స్వరూపానందేంద్ర స్వామి ముహూర్తం పెడతారని కూడా అంటారు. ఇక టీడీపీకి చంద్రబాబుకు కన్నెర్ర కలిగేలా జగన్ పలుమార్లు ఆశ్రమానికి రావడం కూడా ఇపుడు రాజకీయంగా రచ్చకు కారణం అవుతోంది. చంద్రబాబు అన్నారని కాదు కానీ స్వామి రాజకీయ ప్రముఖులతో భేటీలను కొంత తగ్గించాలని ఆస్తిక జనులు కూడా అంటున్నారు. ఇక ఆశ్రమానికి మంచి శక్తి ఉంది. అక్కడ పూజలు బాగా జరుగుతాయి. సాధారణ భక్తులు కూడా పెద్ద సంఖ్యలో వస్తారు. ఇటువంటి వేళ రాజకీయ దుమారం రేగడం, విమర్శలు రావడం మంచిది కాదు అన్న భావన అయితే సగటు భక్త జనంలో ఉంది. మరో వైపు చూస్తే చంద్రబాబు పీఠాన్ని, స్వరూపానందేంద్ర స్వామీజీని విమర్శించడాన్ని అర్చక సంఘాలు కూడా తప్పు పడుతున్నాయి. చంద్రబాబు అలా అని ఉండకూడదు అన్న మాట కూడా వస్తోంది. ఇవన్నీ కాదు కానీ స్వరూపానందేంద్ర స్వామీజీ కేసీయార్ కి జగన్ కి చేసినట్లుగానే చంద్రబాబు కోసం కూడా రాజశ్యామల హోమం చేయిస్తే బాగుంటుంది కదా. ఏ రాజకీయ వివాదం ఇక పైన రాదు అని మేధావులు సెటైర్లు వేస్తున్నారు. మొత్తానికి స్వామికి చంద్రబాబు బాకీ ఉన్నారా. లేక బాబుకు ఆయన బాకీ ఉన్నారో తెలియదు కానీ పీఠం మీద పసుపు పార్టీ పెద్ద ఎత్తున విరుచుకుపడుతోంది.

# ఫస్ట్ వికెట్... గుమ్మనూరు

**కర్నూలు, మార్చి 8, (ప్రజాపాలన ప్రతినిధి) :** మూలిగే నక్కపై తాటికాయ పడిందన్నది సామెత. ఈ సామెత ఏపీ మంత్రి గుమ్మనూరి జయరాంకు సరిగ్గా సరిపోతుంది. రెండున్నరేళ్ల తర్వాత జగన్ మంత్రి వర్గం నుంచి తొలిగించే మంత్రుల్లో గుమ్మనూరి జయరాం ఒకరు. ఆయనపై ఒకటా? రెండా? అనేక ఆరోపణలు. మంత్రిసొంత గ్రామంలో పేకాట క్లబ్బు లపై పోలీసుల దాడి అప్పట్లో సంచలనం రేపింది. మంత్రి సోదరుడే ఈ పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఇక ఈఎస్ఐ స్కామ్ లో నిందితుడితో మంత్రి గుమ్మనూరి జయరాం కుమారుడు చెట్టాపట్టాలేసుకుని తిరగడం, ఖరీదైన కారును గిఫ్ట్ గా తీసుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడయితే ఏకంగా ఆధారలివిగో అంటూ ఏసీబీ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. అయితే తాను బీసీ మంత్రిని అయినందునే తనపై టీడీపీ అనవసర ఆరోపణలు చేస్తుందని, తాను అమాయకుడినని గుమ్మనూరి జయరాం చెప్పుకున్నారు. ఆరోపణలపై గుమ్మనూరి జయరాం ఒక దశలో ముఖ్యమంత్రి జగన్ కు వివరణ ఇచ్చుకున్నారు కూడా. నిజానికి మంత్రిపై వచ్చిన ఆరో?పణలకు జగన్ ఎప్పడో ఆయనను తప్పించాల్సిందని, అయితే విపక్షాలు చేసిన ఆరోపణలకు బలం మరింత ఇచ్చినట్లవుతుందని పార్టీ వర్గాలే అంగీకరిస్తున్నాయి. అయితే ఇప్పుడు గుమ్మనూరి జయరాం పరిస్థి?తి మరింత ఇబ్బందికరంగా మారింది. పంచాయతీ ఎన్నికలు ఆయన రాజకీయ జీవితాన్ని మార్చేలా చేశాయిటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో అధిక స్థానాలను టీడీపీ గెలుచుకుంది. ఆలూరు మేజర్ పంచాయతీలోనూ టీడీపీ మద్దతుదారు అరుణదేవి గెలుపొందారు. ఆలూరు నియోజకవర్గంలో మొత్తం 27 పంచాయతీల వరకూ టీడీపీ గెలుచుకుంది. ఇక్కడ టీడీపీ ఇన్ ఛార్జి కోట్ల సుజాతమ్మ పంచాయతీ ఎన్నికలను దగ్గరుండి పర్యవేక్షించారు. గుమ్మనూరి జయరాంపై ఉన్న వ్యతిరేకత పంచాయతీ ఎన్నికల ఫలితాలతో స్పష్టమయిందని టీడీపీ నేతలు చెబుతున్నారు. మొత్తం మీద అసలే అనేకరకమైన ఆరోపణలను ఎదుర్కొంటున్న గుమ్మనూరి జయరాంకు పంచాయతీ ఎన్నికలు మరింత షాక్ కు గురి చేశాయి.

# వైసీపీ, టీడీపీ నువ్వా, నేనా

**గుంటూరు, మార్చి 8, (ప్రజాపాలన ప్రతినిధి) :** గుంటూరు కార్పొరేషన్ ఎన్నికల బరిలో తొలిసారి అధికార వైసిపి బరిలో నిలుస్తుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన తరువాత జరుగుతున్న తొలి ఎన్నికలు కావడమే ఇందుకు కారణం. తొలి సారి పోటీతోనే మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని వైసిపి టార్గెట్ పెట్టింది. మరోవైపు ఇక్కడ సత్తా చాటాలని టిడిపి కూడా పోరుకు బరిలో నిలిచింది. ఒకపోతే జనసేన -బిజెపి కూటమి కూడా తామే కీలకం అంటూ రంగంలోకి దిగుతోంది. గుంటూరు కార్పొరేషన్ ను అధికార వైసిపి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాజధాని ప్రాంతానికి సమీపంలోని కార్పొరేషన్ కావడంతో ఇక్కడ విజయాన్ని ప్రత్యేకంగా చూస్తోంది. అమరావతి నినాదం గట్టిగా వినిపించే ప్రాంతంలో కూడా జెండా ఎగురవెయ్యాలని చూస్తోంది. మరోవైపు ఇక్కడ ఓటమి చెందితే ఉనికి కే ప్రశ్నార్థకం అని టిడిపి భావిస్తోంది. దీంతో ఆ పార్టీ నేతలు కూడా అధినేత సూచనలతో రంగంలోకి దిగారు. అయితే టిడిపికి స్థానికంగా నాయకత్వ లోపం కనిపిస్తుంది. గెలిచిన ఎమ్మెల్యే మద్దాలి గిరి కూడా పార్టీ మారడం తో టిడిపి నాయకత్వం కోసం ఇబ్బంది పడుతుంది. ఎంపి జయదేవ్ ఉన్నప్పటికీ ఆయన మొత్తం ఎన్నికలను బుజాన వేసుకున్న పరిస్తితి లేదు. కొద్దిరోజుల క్రితం రాజధాని ప్రాంతమైన తాడికొండ నియోజకవర్గంలో మొత్తం 46 గ్రామాలకు పంచాయతీ ఎన్నికలు జరగ్గా..రెబల్ తో కలుపుకుని 38 చోట్ల వైసిపి విజయం సాధించింది. దీంతో ఆ ప్రాంతంలోనే వైసిపి గెలవగా లేనిది ..గుంటూరులో గెలవదా అంటూ వైసిపి నేతలు అభిప్రాయ పడుతున్నారు. ఇకపోతే ఎన్నికల్లో ఈ సారి మిత్ర పక్ష కూటమి కూడా రంగంలోకి దిగింది. స్థానికంగా ఉన్న సామాజిక పరిస్తితులు, ఇతర అంశాల కారణంగా గెలపుపై ఆశలు పెట్టుకున్నారు జనసేన ? బిజెపి అభ్యర్థులు. మొత్తం 57 డివిజన్లు ఉండగా?వీటిలో ఇద్దరు కలిసి 48 చోట్ల పోటీ చేస్తున్నారు. జనసేన 28 చోట్ల, బిజెపి 18 చోట్ల పోటీ చేస్తుంది. ఈ 46 స్థానాలలో అధికంగా గెలుపొంది మేయర్ స్దానం విషయంలో తామే కీలకం అవుతామని వారు చెపుతున్నారు. ప్రధాన ప్రతిపక్షంతో పోటీ పడి అధికార పార్టీ వైఫల్యాలపై విమర్శలు గుప్పిస్తున్నారు. అధికార వైసిపి 57 డివిజన్ల లో పోటీ చేస్తుండగా?. జనసేన- బిజెపి 48 చోట్ల బరిలో దిగాయి. ఇకపోతే మొత్తం 57 డివిజన్లకు గాను టిడిపి?. సిపిఐకి మూడు డివిజన్లు కేటాయించింది. ఇప్పటికే ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన నేతలు..అగ్రనేతల రాకకోసం ఎదురు చేస్తున్నారు. టిడిపి మేయర్ అభ్యర్థిగా కోవెల మూడి రవీంద్ర ఉండగా..వైసిపి మేయర్ అభ్యర్థిగా కావటి మనోహర్ నాయుడును ఎంపిక చేశారు. సుదీర్ఘ కాలం తరువాత జరుగుతున్న మేయర్ ఎన్నికలు కావడంతో ఫలితం మరింత ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో, ఈ ప్రాంతంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల కారణంగా గెలుపు అన్ని పార్టీలకు అనివార్యం గా మారింది. మరి గుంటూరు ఓటర్ ఎటువైపు ఉన్నారో చూడాల్సి ఉంది.

# ఆరు నియోజకవర్గాల్లో జీరో..

తిరుపతి, మార్చి 8, (న్యూస్ పల్స్) పంచాయతీలు అంటే నగర ప్రాంతంలో ఉన్న నియోజకవర్గాల్లో కాకపోయినా, పల్లె ప్రాంతాల్లో ఉన్న నియోజకవర్గాల్లో 50 నుంచి 100 కు పైగా పంచాయతీలు ఉంటాయి. ప్రతిపక్షంగా ఉన్న పార్టీ ఎంత ఘోరంగా ఓడినా ఏ డబుల్ డిజిట్ లో లేదా కనీసం హీనపక్షంలో సింగిల్ డిజిట్ లో అయినా తమ మద్దతుదారులు పాగా వేసేలా చేస్తుంది. స్థానిక నాయకత్వం ఎంత బలహీనంగా ఉన్నా తక్కువలో తక్కువ సింగిల్ డిజిట్ పంచాయతీలు అయినా గెలవడం కామన్. అంతకు మించిన హీనపక్షం ఎక్కడా ఉండదు. అయితే ఏపీలో నాలుగు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మాత్రం విపక్ష టీడీపీకి ఓవరాల్‌గా ఘోర పరాభవం ఎదురవ్వడం ఒక దెబ్బ అయితే.. ఆరు నియోజకవర్గాల్లో కనీసం తమ మద్దతుదారులతో ఖాతా కూడా తెరిపించుకోలేక పోయింది. గత సాధారణ ఎన్నికల్లో 23 అసెంబ్లీ సీట్లతో సరిపెట్టుకున్న టీడీపీ ఈ 20 నెలల్లో పలు చోట్ల మరింత దిగజారింది. చివరకు ఒక నియోజకవర్గంలో ఒక సర్పంచ్ స్థానం కూడా గెలిపించు కోలేనంత దీనస్థితికి దిగజారింది. ఈ ఆరు నియోజకవర్గాల్లో కనీసం ఒక్కటంటే ఒక్క సర్పంచ్ స్థానం కూడా టీడీపీకి రాలేదు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న పుంగనూరులో 85 సర్పంచ్ స్థానాలకు 85 వైసీపీకి ఏకగ్రీవం చేసే వరకు ఆయన నిద్రపోలేదు. ఇక విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న మాచర్లలో 80 కు పైగా స్థానాలకు కేవలం మూడు చోట్ల మినహా అన్ని చోట్ల వైసీపీకి ఏకగ్రీవం కాగా.. ఎన్నికలు జరిగిన ఆ మూడు చోట్ల కూడా వైసీపీ మద్దతుదారులే గెలిచారు. ఇక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న పులివెందుల నియోజకవర్గం మొత్తం మీద 85 పంచాయతీలకు టీడీపీ ఓ ఏడెనిమిది చోట్ల నామినేషన్లు వేసి పోటీ చేయగా.. ఒక్క చోటా గెలవలేదు. ఎంత ఘోరం అంటే ఈ నియోజకవర్గం మొత్తం మీద కేవలం ఆరు వార్డులు మాత్రమే టీడీపీ గెలిచింది. ఇక జమ్మలమడుగు అన్న నియోజకవర్గం ఒకటి ఉందన్న విషయమే చంద్రబాబు కు గుర్తున్నట్టు లేదు. పార్టీ అధికారంలో ఉండగా ఇద్దరు మాజీ మంత్రులు ఆదినారాయణ రెడ్డి, రామసుబ్బారెడ్డి ఇద్దరూ చంద్రబాబును వాడుకున్నారు. ఇప్పుడు అక్కడ పార్టీకి ఓ నాయకుడిని నిలబెట్టే పరిస్థితి కూడా బాబుకు లేదు. చాలా చోట్ల టీడీపీకి పోటీ చేసే దిక్కు లేక ఆదినారాయణ రెడ్డి నిలబెట్టిన బీజేపీ వాళ్లకు సపోర్ట్ చేశారు. ఇక నెల్లూరు రూరల్ నియోజకవర్గం సంగం కార్పొరేషన్లో ఉండగా.. గ్రామీణ ప్రాంతంలో ఉన్న చోట్ల ఒక్క పంచాయతీ కూడా వదలకుండా గెలిపించుకున్నారు వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. అనంతపురం నియోజకవర్గంలోని గ్రామీణ పంచాయతీ ప్రాంతాల్లోనూ ఒక్కటంటే ఒక్క పంచాయతీ కూడా టీడీపీ మద్దతుదారులు గెలవలేదు. ఇక మరికొన్ని నియోజకవర్గాల్లో టీడీపీ సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. అందులో చంద్రబాబు సొంత నియోజకవర్గం చంద్రగిరి కూడా ఉంది. దీనిని బట్టి టీడీపీకి చాలా చోట్ల గ్రామస్థాయిలో పట్టు సడలిపోతోంది. అధికార పార్టీని ఎదుర్కొనే దమ్మున్న నేతలు ఉన్న చోట పర్వాలేదనిపిస్తోన్న మిగిలిన చోట్ల ఘోర పరాజయాలు మూటకట్టుకుంటోంది. రేపు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే పరిస్థితి పునరావృతం అయితే టీడీపీకి బలమైన కేడర్ కూడా దూరమయ్యే ప్రమాదం ఉంది.

## శర్వానంద్ కోసం ఖమ్మం రాబోతున్న మెగాస్టార్..!




టాలీవుడ్ యువహీరో శర్వానంద్ కథానాయకుడుగా నటించిన తాజా చిత్రం శ్రీకారం. ఈ సినిమాలో 'గ్యాంగ్ లీడర్' ఫేమ్ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటించింది. అయితే మార్చ్ 11న శివరాత్రి సందర్భంగా శ్రీకారం మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే సోమవారం శ్రీకారం చిత్రబృందం ప్రీ-రిలీజ్ ఈవెంట్ జరుపనుంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి హాజరవుతున్నట్లు ఇప్పటికే శర్వానంద్ ట్విట్టర్ వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఖమ్మం జిల్లా మమత హాస్పిటల్ గ్రౌండ్ లో శ్రీకారం సినిమా వేడుక జరుగుతుండగా.. ఈ వేడుకకు మెగాస్టార్ చిరుతో పాటు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కూడా ముఖ్యఅతిథిగా రాబోతున్నారని సమాచారం. ఇదిలా ఉండగా.. శ్రీకారం సినిమాతో కిషోర్ రెడ్డి అనే నూతన దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. వ్యవసాయం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే సోమవారం సాయంత్రం 6గంటలకు ప్రీ-రిలీజ్ ఈవెంట్ ప్రారంభం కానుండగా.. పాసెస్ ఉన్నవారికే లోనికి అనుమతి ఉంటుందని ఈవెంట్ మేనేజింగ్ సంస్థ శ్రేయాస్ మీడియా ప్రతినిధి తెలిపారు. అయితే పల్లెటూరు నేపథ్యంలో వచ్చే సినిమాలు శర్వానంద్ కు బాగా కలిసోస్తాయని టాక్. ఎందుకంటే ఇదివరకు శతమానం భవతి మహానుభావుడు సినిమాలు కూడా పల్లెటూరు అంశాలను టచ్ చేసి హిట్టు అందుకున్నాయని సినీవర్గాలు చెబుతున్నాయి. చూడాలి మరి శర్వానంద్ ఈ సినిమా పై భారీ ఆశలే పెట్టుకున్నాడు.

## ఇక తగ్గేదే లేదు.. దూసుకెళ్లడమే : రజనీకాంత్



సూపర్ స్టార్ రజనీకాంత్ ఇప్పుడు పూర్తిగా సిద్ధమైపోయారు. మళ్లీ కెమెరా ముందుకు రాబోతున్నారు తలైవా. 'అన్నాత్తే' షూటింగ్ సమయంలో హైదరాబాద్ లో తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలోకి చికిత్సపొందిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చెన్నైకి వెళ్లిపోయిన రజనీ.. అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇంటికే పరిమితం అయిపోయారు. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత దర్శకుడు శివకు ఫోన్ చేసిన రజనీ.. షూటింగ్ స్టార్ట్ చేయాలని సూచించాడట. దీంతో.. త్వరలోనే సెట్స్ లో అడుగు పెడుతున్నాడట తలైవా. అంతేకాదు.. ఇకపై ఎలాంటి విరామం లేకుండా సినిమా కంప్లీట్ చేయాలని పట్టుదలతో ఉన్నాడట. ఇదే విషయాన్ని దర్శకుడికి క్లియర్ కట్ గా చెప్పేశాడట. ఎలాంటి రిలాక్సేషన్స్ లేకుండా.. వరుస షెడ్యూల్స్ లో సినిమా ఫినిష్ చేయాలని సూచించాడట. ఈ క్రమంలో మొదట ఇంటర్వెల్ బ్యాంగ్ తెరకెక్కించబోతున్నారని తెలుస్తోంది. ఆ తర్వాత ఏకధాటిగా సినిమా పూర్తయ్యే వరకూ కంటిన్యూస్ గా చిత్రీకరిస్తారట.

## నాని పారితోషికం పెంచేశాడటగా.. క్రేజ్ అలా ఉంది మరీ..!



తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరో రేంజ్ ను లెక్కించే విషయాల్లో ముందు వరసలో ఉండేది రెమ్యునరేషన్. ఎంత రెమ్యునరేషన్ తీసుకుంటే ఆ హీరోకు అంత స్టామినా ఉన్నట్టు లెక్క. అభిమానులు కూడా ఇలా ఫిక్సయిపోయారు. కాబట్టి తన స్థాయి నిరూపించేందుకైనా భారీ పారితోషికం తీసుకోవాల్సి ఉంటుంది హీరోలు. ఇక వరసగా హిట్లు పడుతుంటే.. సదరు హీరోల పారితోషికం కూడా పెరుగుతూ పోతుందన్న విషయం కూడా తెలిసిందే.
ఇదే క్రమంలో హీరో నాని తన రెమ్యునరేషన్ భారీగా పెంచేశాడట. అదేంటీ.. 'వి' ఫట్టు కదా అంటారేమో.. ఒక్క సినిమా పోయినా.. మనోడి క్రేజ్ మాత్రం అలాగే ఉంది. అందుకే.. రెమ్యునరేషన్ సెన్సెక్స్ అలా పైకి వెళ్తోంది. అందుతున్న అప్డేట్ ప్రకారం.. ఒక్క సినిమాకు రూ.14 కోట్లు తీసుకుంటున్నాడట నాని. ప్రస్తుతం మనోడి కిట్ లో మూడు సినిమాలున్నాయి.
శ్యామ్ సింఘరాయ్ టక్ జగదీశ్ అంటే సుందరానికి సినిమాలు లైన్లో ఉన్నాయి. ఈ మూడు సినిమాలకు కూడా రూ.14 కోట్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాట నాని. దీంతో.. మనోడి క్రేజ్ ను లెక్కలోకి తీసుకొని మార్కెట్ ను పరిశీలించిన మేకర్స్ సరేనని చెప్పారట. ఇందులో టక్ జగదీశ్ ఏప్రిల్ 23న రిలీజ్ కాబోతోంది. ఈ మూడు చిత్రాల్లో ఏ రెండు హిట్ కొట్టినా.. మళ్లీ సెన్సెక్స్ పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఏం చేస్తారూ.. క్రేజ్ అలా ఉంది మరి!

## వావ్ ఇంట్రస్టింగ్: జగ్గూభాయ్‌తో కలిసి శ్రీకాంత్‌ను ఢీకొడుతున్న బాలయ్య..!



బోయపాటి సినిమాల్లో కాస్టింగ్ ఎంత భారీగా ఉంటుందో అందరికీ తెలిసిందే. హంగూ ఆర్భాటాలతో ఓ లెవల్లో ఆయన సినిమాలు తెరకెక్కుతుంటాయి. ఇప్పుడు రాబోతున్న బీబీ-3 సినిమాలో కూడా భారీ తారాగణం ఉండబోతోంది. అయితే.. ఇందులో మెయిన్ విలన్ గా శ్రీకాంత్ కనిపించనుండగా.. జగపతి బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. బోయపాటి 'లెజెండ్' తోనే విలన్ గా సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టిన జగ్గూభాయ్.. ఈ సినిమాలోకూడా నటిస్తుండడంతో విలన్ క్యారెక్టరే అనుకున్నారు చాలా మంది. కానీ.. అందుతున్న సమాచారం ప్రకారం పక్కా పాజిటివ్ పాత్ర అంట. అది కూడా బాలయ్యకు రైట్ హ్యాండ్ గా ఉండబోతున్నాడని సమాచారం. అంతేకాదు.. జగ్గూభాయ్ తోనే ఈ సినిమా కథ టర్న్ అవుతుందని కూడా తెలుస్తోంది. మొత్తానికి.. ఈ సినిమాలో జగపతి బాబుతో కలిసి శ్రీకాంత్ ను ఢీకొట్టబోతున్నాడు బాలకృష్ణ. మే 28న రిలీజ్ కాబోతు న్న ఈ చిత్రానికి ఇప్పటి వరకూ టైటిల్ అనౌన్స్ చేయలేదన్న సంగతి తెలిసిందే. అయితే.. శివరాత్రి సందర్భంగా సినిమా టైటిల్ తోపాటు ఫస్ట్ లుక్ కూడా రిలీజ్‌చేయబోతున్నారని సమాచారం.

## మా హీరోయిన్‌ను చెల్లిని చేశావా.. అంటున్నారుః విష్ణు




మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'మోసగాళ్లు'. బ్యాంకును కొల్లగొట్టే సస్పెన్స్ థ్రిల్లర్ గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. జెఫ్రీ గీ చిన్ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే.. ఈ సినిమాలో ఓ ఇంట్రస్టింగ్ న్యూస్ ఉంది. ఇప్పటి వరకూ టాలీవుడ్ టాప్ హీరోయిన్ గా వెలుగొందిన కాజల్.. ఈ మూవీలో విష్ణు చెల్లిగా నటిస్తోంది. అయితే.. కాజల్ తన చెల్లిగా నటిస్తుండడంపై కొందరు హీరోలు కామెంట్ చేస్తున్నారని చెప్పాడు విష్ణు. మొదటగా కాజల్ పాత్రకు ప్రీతిజింతాను అడిగారట. కానీ.. ఓ బలమైన కారణం చెప్పి ఆమె నటించలేనని చెప్పిందట. అమెరికాకు సంబంధించిన మనీ స్కామ్ కావడంతో తాను చేయలేనని చెప్పిందట ప్రీతి. తన ఫ్యామిలీ మొత్తం అమెరికాలో ఉంటోందని ఇలాంటి సినిమాలో నటిస్తే బాగుండదని చెప్పిందట.
దీంతో.. కాజల్ ను అప్రోచ్ అయినట్టు వెల్లడించాడు విష్ణు. అయితే.. స్టార్ హీరోయిన్ గా ఉన్నప్పటికీ సిస్టర్ పాత్రలో నటించడానికి కాజల్ వెంటనే ఒప్పుకుందని చెప్పాడు విష్ణు. కాగా.. ఈ విషయమై పలువురు హీరోలు ఆటపటిస్తున్నారని చెప్పాడు మంచు హీరో. మా సినిమాల్లోని హీరోయిన్ ను సిస్టర్ గా మార్చేశావా? అని ఫన్నీగా అడుగుతున్నారని చెప్పాడు. అయితే.. ఈ సినిమాలో కాజల్ పాత్ర తన క్యారెక్టర్ కన్నా చాలా కీలమైందని తెలిపాడు విష్ణు. దాదాపు రూ.50 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సునీల్ శెట్టితోపాటు నవదీప్ నవీన్ చంద్ర ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్ టైన్మెంట్ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై విష్ణు స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇదిలాఉండగా.. ఈ సినిమాను రిలీజ్ చేయడానికి ముందే 10 నిమిషాల మూవీని ప్రేక్షకులకు చూపించబోతున్నారు. తద్వారా క్యూరియాసిటీ పెంచి థియేటర్లకు రప్పించేందుకు ప్లాన్ చేస్తున్నారు.

## 4వ సినిమా కూడా ఖరారు చేసిన వైష్ణవ్ తేజ్..!



మెగాహీరో వైష్ణవ్ తేజ్ ఈ ఏడాది ఉప్పెన సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఫస్ట్ సినిమాతోనే మంచి హిట్ అందుకొని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టుకున్నాడు. ఉప్పెన మూవీ మొత్తానికి యాభై కోట్ల పైనే వసూల్ చేసిందని ట్రేడ్ వర్గాల టాక్. అయితే ఉప్పెన విడుదలకు ముందే తన రెండో సినిమా కంప్లీట్ చేసాడు వైష్ణవ్. గతేడాది లాక్ డౌన్ లోనే ఆ సినిమా షూటింగ్ పూర్తిచేశారు. ప్రస్తుతం తాత్కాలికంగా కొండపోలం అనే పేరుతో ప్రచారంలో ఉన్న ఆ సినిమాకు క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో వైష్ణవ్ జోడిగా హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ నటించింది. పల్లెటూరు నేపథ్యంలో సాగే ఈ సినిమా షూటింగ్ ఎక్కువగా వికారాబాద్ అడవుల్లో పూర్తిచేశారు.
ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మించారు. ఇప్పుడు ఈ సినిమా విడుదలకు సిద్ధం అవ్వడానికి రెడీ అవుతోంది. డిస్ట్రిబ్యూటర్ లక్ష్మణ్ ఈ చిత్రం యొక్క థియేట్రికల్ హక్కులను రూ.11 కోట్లకు దక్కించుకున్నట్లు సమాచారం. అలాగే ఈ సినిమాను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ అంతటా పంపిణీ చేయనున్నారట. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా ఫార్మాలిటీస్ కాగానే వెంటనే విడుదల తేదీని ప్రకటిస్తారని తెలుస్తుంది. ఇదిలా ఉండగా.. వైష్ణవ్ త్వరలో తన మూడో ప్రాజెక్ట్ మొదలు పెట్టనున్నాడు. అన్నపూర్ణ ఫిల్మ్ స్కూల్ నుండి ఓ నూతన దర్శకుడు మూడో సినిమా తెరకెక్కించనున్నాడు. అయితే ఈ కొత్త సినిమాను మనం ఎంటర్టైన్మెంట్స్ నిర్మించనుంది. అలాగే వైష్ణవ్ నాలుగో సినిమా కూడా ఫిక్స్ చేసాడట. ఆ సినిమాను బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించనున్నాడని సమాచారం. మొత్తానికి ఈ మెగాహీరో బిజీ అయ్యే ప్రయత్నంలో ఉన్నాడు.

## నా అందం అలా ఉంది.. నన్నేం చేయమంటారు : ఇలియానా



ఇలియానా అంటే అందం.. అందం అంటే ఇలియానా అన్నట్టుగా ఉండేది టాలీవుడ్లో. ఈ నడుము సుందరి జమానా అలా సాగిపోయింది. తన అందంతో తెలుగు ప్రేక్షకులను ఓ ఊపు ఊపేసిందీ అమ్మడు. అయితే.. ఇటీవల ఇలియానా బాడీ షేప్ పై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు కొందరు. తాజాగా.. నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయమై ఫైర్ అయ్యిందీ గోవా బ్యూటీ. తనలో బ్యూటీ స్పాట్స్ కూడా ఉన్నాయని వాటిని కాకుండా లోపాలను మాత్రమే ఎత్తిచూపడం సరికాదని చెబుతోంది. అంతేకాదు.. తన బాడీ పార్ట్స్ లో కొన్ని భాగాలు తనకు కూడా నచ్చవని చెప్పడం విశేషం. ఎదభాగంతోపాటు చేతులు సన్నగా ఉంటాయని ముక్కు పెదాలు కూడా సరిగా ఉండవని చెప్పింది ఇలియానా. అంతేకాకుండా.. తాను చూడ్డానికి అంత పొడవుగా కనిపించనని నల్లగా కూడా ఉంటానని చెప్పుకొచ్చిందీ భామ. ఈ విషయాలను తనను వేధిస్తుంటాయని చెప్పడం ద్వారా.. తనలోని ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ ను బయట పెట్టింది గోవా సుందరి. ఎవరైనా తన బాడీ సైజ్ గురించి చెప్పమంటే ఇబ్బంది పడతానని కూడా చెప్పింది.

## మెగా హీరో భీష్మ కాంబో ఇంట్రెస్టింగ్ న్యూస్



మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఎఫ్ 3 మరియు గని సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అవుతున్నాడు. ఒక వైపు ఈ రెండు సినిమాలు చేస్తూనే మరో వైపు కొత్త సినిమాలకు కూడా కమిట్ అవుతున్నారు. సినీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం గత ఏడాది భీష్మ సినిమా తో సూపర్ హిట్ ను దక్కించుకున్న వెంకీ కుడుముల దర్శకత్వంలో వరుణ్ తేజ్ సినిమా చేయబోతున్నాడట. ఇప్పటికే స్క్రిప్ట్ రెడీ చేసిన దర్శకుడు వెంకీ కుడుముల త్వరలోనే వరుణ్ తేజ్ తో సినిమా మొదలు పెట్టబోతున్నట్లుగా టాక్ వినిపిస్తుంది. ఛలో మరియు భీష్మ సినిమాలతో సక్సెస్ ఫుల్ దర్శకుడిగా పేరు దక్కించుకున్న వెంకీ కుడుముల మరో సక్సెస్ ను వరుణ్ తేజ్ తో దక్కించుకుంటాడా అనేది చూడాలి. గత ఏడాది వెంకీ కుడుముల మెగా స్టార్ చిరంజీవికి కథ వినిపించాడనే వార్తలు వచ్చాయి. కాని చిరు కాకుండా వరుణ్ తేజ్ తో సినిమా ఫైనల్ అయ్యిందని అంటున్నారు. ఇటీవల మహేష్ బాబుతో కూడా వెంకీ కుడుమల సినిమా అంటూ ప్రచారం జరిగింది. కాని చివరకు వెంకీ కుడుముల కొత్త సినిమాను మెగా హీరో వరుణ్ తేజ్ తో చేసేందుకు సిద్దం అవుతున్నాడని అంటున్నారు. పూర్తి వివరాలు త్వరలో వెళ్లడయ్యే అవకాశం ఉంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com